



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 261 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 28 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :261 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 28 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# కార్యకర్తలే మా అధినేతలు

# వారే మా ప్రాణం

## కడపలో ప్రారంభమైన టీడీపీ మహానాడు, తొలిరోజు ప్రసంగించిన చంద్రబాబు

- పార్టీకి కార్యకర్తలే అసలైన యజమానులని ఉద్ఘాటన
- వారి త్యాగాలను వృథా పోనివ్వమని, అండగా ఉంటామని భరోసా
- సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడి
- రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలవాలని పిలుపు
- గత ప్రభుత్వ పాలనపై విమర్శలు, భవిష్యత్ ప్రణాళికల వెల్లడి

వివరాలు 2లో..

## థియేటర్ల బంద్ వ్యవహారం... జనసేన నేతపై వేటు వేసిన పవన్ కల్యాణ్

- థియేటర్ల బంద్ ప్రకటన వెనుక జనసేన నేత ఉన్నాడంటూ వార్తలు
- అత్తి సత్యనారాయణపై వేటు వేసిన పవన్
- పార్టీ సభ్యత్వం కూడా రద్దు



పెన్ పవర్ డెస్క్:సినిమా థియేటర్ల బంద్ వ్యవహారం కీలక మలుపు తిరిగిం ది. ఈ వ్యవహారం వెనుక జనసేన నేత ఉన్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజమండ్రి జనసేన ఇన్ఛార్జ్

వివరాలు 2లో..

## కొడాలి నానిని చూసేందుకు ఎవరూ రావద్దు



- శస్త్ర చికిత్స తర్వాత హైదరాబాద్ లోని నివాసంలో ఉంటున్న కొడాలి నాని
- ఇటీవల ఓ వివాహ రిసెప్షన్ కు హాజరైన నాని
- నాని కోలుకున్నారనే భావనతో ఆయనను కలిసేందుకు సిద్ధమవుతున్న వైసీపీ శ్రేణులు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి కొడాలి నానికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో,

వివరాలు 2లో..

### రెండో విడత పద్మ పురస్కారాలు:

## శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- ఢిల్లీలో ఘనంగా పద్మ పురస్కారాల రెండో విడత కార్యక్రమం
- నటి శోభనకు పద్మభూషణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణకు పద్మశ్రీ
- ఏపీ నుంచి వి. రాఘవేంద్రాచార్య, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణలకు పద్మశ్రీలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళ వారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం

వివరాలు 2లో..

## సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదు



- పాకిస్థాన్‌ను హెచ్చరిస్తూనే.. సర్దార్ పటేల్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోమని ప్రధాని మోదీ
- సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదన్న ప్రధాని
- ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోందని మోదీ వ్యాఖ్య
- పాక్‌లో ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని ఆరోపణ
- శాంతిని కోరుకుంటాం, కానీ పరోక్ష యుద్ధంతో వస్తే సహించబోమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

- తెనాలిలో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు
- చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని జగన్ ఆరోపణ
- పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చారని విమర్శ
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ధ్వజం
- హక్కులను కాలరాస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణల నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఉటంకిస్తూ ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై

వివరాలు 2లో..

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

- కడపలో అంగరంగ వైభవంగా మహానాడు
- వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అద్భుత ప్రసంగం
- ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు విజన్‌తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపు
- విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఆయన ఘన స్వాగతం పలికారు. తాను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చానని.. ఆ తరువాత గాజువాక ప్రజానీకం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా..

వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్కేపై సీఐడీ కేసు నమోదు

- మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసు
- ఆర్కేను 127వ నిందితుడిగా చేర్చిన సీఐడీ
- ఇప్పటికే ఈ కేసులో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత ఆళ్ల రామకృ ష్ణారెడ్డి (ఆర్కే) పై ఆంధ్రప్ర దేశ్ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. 2021లో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి



వివరాలు 2లో..

## ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారతీయ సిందూరం ప్రాముఖ్యతను చాటామన్న అమిత్ షా
- పాక్ ఉగ్రస్థావరాలపై దాడులతో దేశం గర్వపడేలా చేశామని వ్యాఖ్య
- మోదీ వల్లే ఇది సాధ్యమైందని, శాంతికి భంగం కలిగించేవారు బాధతో మూలుగుతున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారతీ య మహిళల నుదుటిన వెలిగే సిందూరం యొక్క ప్రాముఖ్యతను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# విస్తరణకు వేళాయె

తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు లైన్ క్లియర్ అయింది. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు అధినాయకత్వంతో చర్చించిన అనంతరం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలిసింది. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.

**ఆశావహులు ఎక్కువే...**

బీసీ సమాజికవర్గం నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా ఇద్దరి పేర్లు ఉన్నాయి. ఎస్టీ సామాజికవర్గం కింద బాలూ నాయక్ పేరు ఖరారయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. ఇక రెడ్డి సామాజికవర్గంలో సుదర్శన్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తున్నా ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో సుదర్శన్ రెడ్డికే అవకాశాలున్నాయంటున్నారు. మరొక వైపు ఎస్సీ సామాజికవర్గం కింద గడ్డం వివేక్ పేరు కూడా పరిశీలనలో ఉంది. గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా ఇవ్వాల్సి వస్తుందని భావిస్తే ఆయన స్థానంలో మరొకరికి అవకాశం దక్కే ఛాన్సు ఉందని అంటున్నారు.

**బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని...**

బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. మరోసారి ఈ నెల 30వ తేదీన ఢిల్లీకి వెళ్లి ముహూర్తాన్ని నిర్ణయించనున్నారు.

# ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచానికి తెలియజేశామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిందని అన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించి, దేశం గర్వపడేలా చేశామని, ఇది కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే సాధ్యమైందని ఆయన కొనియాడారు.

దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన శక్తులను వెనక్కి తరిమికొట్టామని, ఇప్పుడు వారు తమ చర్యలకు పశ్చాత్తాపంతో బాధపడుతున్నారని అమిత్ షా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, నిఘా వర్గాల కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుతమైన సమన్వయం వల్లే 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని ఆయన గతంలోనూ పలుమార్లు స్పష్టం చేశారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. వీటిలో రెండు ప్రధాన ఉగ్ర కార్యాలయాలు కూడా ఉన్నట్లు అమిత్ షా గతంలో తెలిపారు. అయితే, ఈ దాడుల్లో పాకిస్థానీ పౌరులకు గానీ, వారి సైనిక స్థావరాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ప్రభుత్వ, సైనిక వర్గాలు వెల్లడించాయి.

# కార్యకర్తలే మా అధినేతలు వారే మా ప్రాణం...

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, పార్టీకి ప్రాణశక్తితో పాటు ఆయుధం కూడా వారేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంగళవారం కడపలో ప్రారంభమైన మహానాడు తొలిరోజు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, పహల్గాం దుర్ఘటన మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సైనికులకు, అలాగే పార్టీలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కడప గడ్డపై దీనిని నిర్వహించడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తన మనసు ఉప్పొంగుతోందని, వారి త్యాగాలను ఎప్పటికీ వృథా కానివ్వమని, వారికి అన్ని విధాలా అండగా నిలబడి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు.

**కార్యకర్తల పోరాటమే అద్భుత విజయానికి కారణం**

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన అసాధారణ విజయం కార్యకర్తల పోరాట పటిమ, త్యాగాల వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ల వాటాతో చరిత్ర సృష్టించామంటే దానికి పసుపు సైనికులే కారణమని కొనియాడారు. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం కూడా ఈ భారీ విజయానికి దోహదపడిందని తెలిపారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని, ఈ విషయాన్ని ప్రతి నాయకుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. "43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను మనం ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందన్న వారి పనే అయిపోయింది కానీ, టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది," అని చంద్రబాబు ఉద్వేగంగా అన్నారు.

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించారని, అయినా ఎవరూ జెండా దించలేదని గుర్తుచేశారు. "మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలారు. అలాంటి ఎందరో కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను," అని చంద్రబాబు తెలిపారు.

పాలనలో టీడీపీనే ట్రెండ్ సెట్టర్

సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీయే ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి మహిళలకు ఆస్తిహక్కు వరకు, రూ.2కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకు, రూ.30 పింఛన్ నుంచి నేటి రూ.4000 పింఛన్ వరకు అనేక కార్యక్రమాలకు టీడీపీనే శ్రీకారం చుట్టిందని వివరించారు. దీపం పథకం, డ్వాక్రా సంఘాల సాధికారత, ఐటీ ఉద్యోగాల కల్పన, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం వంటివి టీడీపీ ఘనతలేనని పేర్కొన్నారు. "ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు, ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు, పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి ఒక ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించామని గుర్తుచేశారు.

**అవినీతిపై రాజీలేని పోరాటం, భవిష్యత్ ప్రణాళికలు**

తాను నిత్య విద్యార్థినని, ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు సేవ చేస్తానని చంద్రబాబు తెలిపారు. అవినీతిపై టీడీపీ మొదటి నుంచీ రాజీలేని పోరాటం చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు ఇది కొనసాగిందని అన్నారు. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై తాము చేసిన ఉద్యమం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణకు ఆదేశాలిచ్చామని, దోచుకున్న సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు.

భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తామని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. "ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్‌లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను" అని ప్రకటించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన, ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలకు పెంచడం, జీరో పావర్టీ సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

**సంక్షేమ పథకాలు, పెట్టుబడులు**

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. 64 లక్షల మందికి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, దీపం పథకం ద్వారా కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో తల్లికి వందనం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 11 నెలల్లో 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపి రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల 57 వేల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుందని, తాను ఈ మేరకు ప్రధానికి నివేదిక ఇచ్చానని గుర్తుచేశారు.

**సీమ అభివృద్ధి, పార్టీ బలోపేతం**

రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చింది టీడీపీయేనని, తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు పూర్తిచేశామని చంద్రబాబు అన్నారు. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులను పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పార్టీలో కింది స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలని, దానికి ఈ మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగుజాతిని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపే వరకు నిరంతరం పనిచేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదు

దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు.

"ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని మోదీ అన్నారు.

తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.

# తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఈ ఘటనే నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, పోలీసులకు అడ్డూ అదుపూ లేని అధికారాలను కట్టబెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కరువైందని, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను గాలికొదిలేసి కఠినమైన 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీ), గిరిజనులు (ఎస్టీ), మైనారిటీ వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెనాలిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అయితా నగర్‌కు చెందిన దళిత, మైనారిటీ యువకులైన చెబ్రోలు జాన్ విక్టర్, దోమ రాకేష్, షేక్ బాబులాల్‌లపై పట్టపగలు పోలీసులు దారుణంగా దాడి చేశారని జగన్ తెలిపారు. "బాధితులను రోడ్డుపై కూర్చోబెట్టి, వారి పాదాలపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారు. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారి కాళ్లను తొక్కి పట్టుకుంటే, మరో అధికారి పైశాచికంగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది ఈ అమానుష ఘటనను వీడియో తీస్తూ, నవ్వుతూ, పాత లాఠీలు విరిగిపోతే కొత్తవి అందించడం అత్యంత హేయమైన చర్య" అని జగన్ పేర్కొన్నారు. ఈ దారుణమైన సంఘటన దాదాపు నెలరోజుల పాటు వెలుగు చూడకుండా దాచిపెట్టారని, స్థానికులు భయంతో నోరు మెదపలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఒక వీడియో వైరల్ అయిన తర్వాతే ఈ అరాచకం బయటపడిందని, ఈ ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణానికి ఇది నిదర్శనమని జగన్ విమర్శించారు. "ఇది కేవలం వెలుగులోకి వచ్చిన ఒక్క ఘటన మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలు భయం, బెదిరింపుల కారణంగా వెలుగు చూడటం లేదు. పోలీసులు థర్డ్–డిగ్రీ చిత్రహింసలకు పాల్పడుతున్నారు, చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ప్రజాస్వామ్య పునాదులను నిర్లజ్జగా అపహాస్యం చేస్తున్నారు. ఈ అడ్డూ అదుపూ లేని సంస్కృతి చట్ట అమలుపై ప్రజలకున్న నమ్మకాన్ని నాశనం చేస్తోంది, రాజ్యాంగాన్ని కేవలం కాగితపు ముక్కగా మార్చేసింది" అని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని జగన్ అభివర్ణించారు. "సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టడమే పోలీసుల పని, వారే న్యాయమూర్తులుగా, శిక్షలు అమలు చేసేవారిగా మారడం కాదు. బహిరంగంగా కొట్టడమనేది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు. ఈ క్రూరత్వానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి" అని జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొడాలి నానిని చూసేందుకు ఎవరూ రావద్దు

- మొదటి పేజీ తరువాయి

ఆయనను పరామర్శించేందుకు గుడివాడ నియోజ కవర్గం నుంచి గానీ, ఇతర ప్రాంతాల నుంచి గానీ అభిమానులు, వైసీపీ శ్రేణులు హైదరాబాద్ రావద్దని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైసీపీ నేత దుక్కిపాటి శశిభూషణ్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. శస్త్రచికిత్స అనంతరం కొడాలి నానికి ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని, ఎక్కువ మంది వ్యక్తులను కలిస్తే ఆయన ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు సూచించినట్లు శశిభూషణ్ తెలిపారు. ముఖ్యంగా కొవిడ్ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఇటీవల కొడాలి నాని తప్పనిసరి పరిస్థితుల్లో ఓ సన్నిహిత మిత్రుడి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారని, ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఆరోగ్యం కుదుటపడిందని కొందరు భావిస్తున్నారని... ఈ క్రమంలోనే పలువురు ఆయనను పరామర్శించేందుకు హైదరాబాద్ వస్తున్నట్లు తెలిసిందని,

అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఇది శ్రేయస్కరం కాదని అన్నారు. మరో రెండు నెలల్లో కొడాలి నాని పూర్తి ఆరోగ్యంతో అందరికీ అందుబాటులోకి వస్తారని శశిభూషణ్ స్పష్టం చేశారు. అప్పటివరకు అందరూ సహకరించాలని కోరారు. కాగా, కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో ప్రాథమిక చికిత్స తీసుకున్న అనంతరం, మెరుగైన వైద్యం కోసం ముంబై వెళ్లిన విషయం తెలిసిందే. ముంబైలో ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు.

## థియేటర్ల బంద్ వ్యవహారం...

## జనసేన నేతపై వేటు వేసిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

అత్తి సత్యనారాయణపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వేటువేశారు. ఆయన పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేశారు.

ఆయనపై వచ్చిన ఆరోపణలు సత్యమా? అసత్యమా? అని తేలేంత వరకు పార్టీకి దూరంగా ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు జనసేన పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. అత్తి సత్యనారాయణకు సినీ డిస్ట్రిబ్యూటర్ గా ఎంతో పేరు ఉంది.

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర అధ్యక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ కుటుం సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అనుక్షణం భుజం తట్టి సహకారం అందిస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహానాడులో మొదటి ప్రసంగం చేస్తుండడాన్న తన జీవితంలో మరచిపోలేనని తెలిపారు. ఇది తనకు దక్కిన గౌరవం ఒక్కటే కాదని.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి తానే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కాగా, కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అపోహలు లేవనెత్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ, ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతమని తెలిపారు. నందమూరి తారక రామారావు ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారని... కానీ, 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో' అనే నినాదం మొదలైందన్నారు. అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలన్నారు. టీడీపీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు ద్వారా.. యువ నాయకత్వం లోకేశ్ ద్వారా వచ్చాయని, కీర్తిశేషులు ఎన్టీఆర్ ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ ఆచంద్రార్కం కొనసాగుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్కేపై సీఐడీ కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

ఈ కేసు నమోదైంది. ఈ దాడి కేసులో ఆయన్ను 127వ నిందితుడిగా సీఐడీ పోలీసులు చేర్చారు.

వివరాల్లోకి వెళితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, 2021 అక్టోబర్ 19న మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత, ఈ దాడి కేసును కూటమి ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ కేసు విచారణను సీఐడీ వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్ అయ్యారు.

## రెండో విడత పద్మ పురస్కారాలు: శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- మొదటి పేజీ తరువాయి

అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేశారు.

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శోభన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వి. రాఘవేంద్రాచార్య పంచముఖి (సాహిత్యం, విద్య), ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ (సాహిత్యం, విద్య) కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌కు పద్మభూషణ్ పురస్కారం లభించింది.

# కాణిపాక దేవస్థానంలో యోగా కార్యక్రమాలు







**కాణిపాకం పెన్ పవర్ మే 27 :** 11వ అంతర్జాతీయ దినోత్సవం యోగాంధ్రలో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు ఒక నెల రోజులు జిల్లాలో నిర్వహించే ఫ్రీ యోగా కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఉదయం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కాణిపాక దేవస్థానము నందు యోగా కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,డి ఆర్ ఓ.కె. మోహన్ రావు, ఈ ఓ.పెంచాల కిషోర్,పర్యటకశాఖ ఆర్ డి రమణ ప్రసాద్, డివియం శ్రీనివాసులు, జిల్లా పర్యాటక అధికారి గౌరీ, ఆర్డీఓ భవాని, గ్రామ సర్పంచ్ శాంత సాగర్ రెడ్డి యోగ మాస్టర్ శ్రీనివాస్ నాయుడు,జిల్లా అధికారులు బాలాజీ,డాక్టర్లు సుధారాణి, ఆల అధికారులు,సిబ్బంది,యోగ టీచర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## భారతీయుల సనాతన సంపదైన యోగాను

# జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

### యోగాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, పెన్ పవర్ మే27:** భారతీయుల సనాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారిలు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక కృష్ణాపురం ఠాణా నుండి నాలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహన వచ్చేలా రానున్న 25 రోజుల్లో మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన 5 ప్రదేశాల్లో తిరుమల, శ్రీహరి కోట, చంద్రగిరి కోట, శ్రీకాళహస్తి, ఎస్.వి జూ పార్క్ లలో యోగా పై పలు అవగాన కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ నెల మే 29న ఎస్.వి జూ పార్క్ లో మొదలు జూన్ 19 వరకు ఈ 5 ప్రదేశాలలో వాటి యొక్క ప్రాముఖ్యతను పెంపొందించేలా మరియు 1000 మందితో కూడిన యోగా శిక్షణ నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు. దీంతో పాటు రాష్ట్ర స్థాయి కార్యక్రమం జూన్ 15న 5000 మందితో తిరుమలలో నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్ లను ఏర్పాటు చేశామని వారు ఒక్కొక్కరు 200 మందికి ట్రైనింగ్ ఇచ్చి ప్రతి మండలంలో, గ్రామంలోని ప్రతి పౌరుడికి యోగాపై అవగాహన కలిగేలా చూస్తున్నామని, సుమారు జిల్లాలో 10 లక్షల మంది యోగాలో ప్రావీణ్యం పొందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖ పట్టణంలో ప్రధానమంత్రి హాజరు కానున్న కార్యక్రమానికి కూడా జిల్లా నుండి యోగా లో శిక్షణ తీసుకున్న వారిని పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగ పై అవగాహన కలిగేలా అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతట చేపడుతామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో సుమారు ఐదు లక్షల మంది తో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ




స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగాంధ్ర యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలిపి అందరికీ యోగా పట్ల అవగాహన కల్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. నెల రోజుల పాటు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందిరా మైదానం, వినాయక సాగర్‌లో ప్రతి రోజు ఉదయం శిక్షకులచే యోగా చేస్తున్నారని ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి

# ఘన స్వాగతం







**వైఎస్సార్ కడప జిల్లా, మే 27 :** జిల్లాలో మూడు రోజులపాటు జరగనున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయా నికి సాయంత్రం 7:35 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, తదితరులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లాకలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మహానాడు ప్రాంగణానికి సాయంత్రం 7.40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

## జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం

# అవసరమైన భూమిని గుర్తించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ మే 27 :** జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల భూమి కావాల్సి ఉండగా, కళ్యాణదుర్గం పట్టణంలోని ధర్మవరం రోడ్డులో ఉన్న సర్వే నంబర్ 464లో ఉన్న 17.12 ఎకరాలను, సర్వే నంబర్ 465లో ఉన్న 1.35 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కళ్యాణదుర్గం మండలంలోని ఈస్ట్ కోడిపల్లి గ్రామం వద్దనున్న సర్వేనెంబర్ 389 లో ఉన్న 37.45 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి పరిశీలన చేసి వివరాలు తెలియజేయాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సూర్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడులో ఫస్ట్ బెస్ట్ బ్లడ్ డోనార్‌గా టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి

### ముఖ్యమంత్రి బ్లడ్ డోనర్ పత్రం అందజేత...





**కడప పెన్ పవర్ మే 27 :** కడపలో మహానాడు సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ బ్లడ్ డోనేషన్ క్యాంపులో మొట్టమొదటి రక్తదాతగా పాల్గొన్న పోలిట్ బ్యూరో సభ్యులు & కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రక్తదాతగా గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి కార్యకర్త రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా నిలవాలని శ్రీనివాసరెడ్డి అన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగా శిక్షణ దినోత్సవం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు పెన్ పవర్ మే 27 :** జిల్లాలో యోగా మాస్టర్ శిక్షణ కార్యక్రమం ను విజయ వంతంగా పూర్తి చేశామని సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ తెలిపారు. మంగళవారం చిత్తూరు పట్టణం నందు గల పివికేఎన్ ప్రభుత్వ కళాశాల యోగా హాల్ నందు ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలకు శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమం నకు సమగ్ర శిక్ష ఏపిసి, జిల్లా విద్యాధికారి వరలక్ష్మి, డిఎస్‌డిఓ బాలాజీ, జిసిడిఓ ఇంద్రాణి, ఆయుష్ డాక్టర్లు ప్రసన్న లక్ష్మి, డిఏఓ నోడల్ ఆఫీసర్, చిత్తూరు వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షులు రవీంద్ర రెడ్డి, నూర్ మహమ్మద్, బాబు లతో కలసి యోగా మాస్టర్ ట్రైనర్లులకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఏ పి సి,జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ శిక్షణ ముగింపు కార్యక్రమము ను విజయ వంతంగా పూర్తి చేశామని, యోగ చేయడం వల్ల కలిగే ఆరోగ్య లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పొందిన ఫిజికల్ డైరెక్టర్లు,పిఈటిలు శిక్షణానంతరం వారి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలు యోగా శిక్షకులు పాల్గొన్నారు.

## తిరుమలలో మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణ చర్యలపై సమీక్ష



**తిరుమల పెన్ పవర్ మే 27 :** తిరుమలలోని అలిపిరి మెట్లమార్గం మరియు ఘాట్ రోడ్డుల వద్ద ఇటీవల కాలంలో వన్యమృగాలు, ముఖ్యంగా చిరుతపులుల కదలికలు పెరిగిన నేపథ్యంలో మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణ చర్యలపై మంగళవారంనాడు గోకులం సమావేశ మందిరంలో ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం జరిగింది. టీటీడీ ఈవో జే.శ్యామల రావు (వర్చువల్) అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కూడి ఈ సమావేశాన్ని టీటీడీ అటవీ శాఖ, అటవీ శాఖ, వివిధ విభాగాల అధికారులతో నిర్వహించారు.



**సమావేశంలోని ముఖ్యాంశాలు :** అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయింపు. ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ ద్వారా చెత్తను తొలగించేందుకు చర్యలు, టీటీడీ అటవీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విజిలెన్స్ శాఖలతో కలిసి అటవీ శాఖ సమన్వయంతో నడకమార్గంపై నిరంతర జాయింట్ డ్రైవ్ నిర్వహణపై చర్చించారు. అలాగే మానవ-వన్యప్రాణి ఘర్షణ నివారణకు తక్షణ, దీర్ఘకాలిక చర్యల రూపకల్పనలో Wild Life Institute, అటవీ శాఖల సహకారం అవసరమన్నారు. అలిపిరి మార్గాన్ని "చిరుత రహిత ప్రాంతంగా" మార్చేందుకు కెమెరా ట్రాపులు, స్మార్ట్ స్టిక్స్, బయో ఫెసన్సింగులు, నెట్ గన్స్, హై ఫ్లాష్ టార్చులు, పెప్పర్ స్ప్రేలు తదితర రక్షణ పరికరాల వినియోగం, నిషేధిత ఆహార పదార్థాల అమ్మకంపై దుకాణదారులకు ఆంక్షలు, అవగాహన కల్పించడంపై చర్చించారు. అలిపిరి మెట్ల మార్గంలో 2.5 కిలోమీటర్ల పొడవు ఉన్న ఏడవ మైలు నుండి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు పటిష్ట భద్రత కల్పన, నిఘాపై ప్రత్యేక దృష్టి, ప్రతి నెల మానవ-వన్యప్రాణి ఘర్షణలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళికల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ సైంటిస్ట్ డా.రమేష్ కృష్ణమూర్తి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, డి.ఎఫ్.ఓ వివేక్ ఆనంద్, టీటీడీ డీసీఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, శ్రీ వెంకటేశ్వరులు, ఆరోగ్య అధికారి డా. మధుసూదన్, వీజీవో సురేంద్ర, అలిపిరి ఏవీఎస్ఓ రమేష్ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శ్వాస, శక్తి, ప్రశాంతత : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు, పెన్ పవర్ మే 27 :** యోగాతో శ్వాస యోగాతో శక్తి,యోగా ప్రశాంతత కలుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యాటక శాఖ ఆర్‌డి. రమణ ప్రసాద్ డివిఎం శ్రీనివాసరావు, జిల్లా పర్యటక శాఖ అధికారిణి గౌరీ, ఈ ఓ.పెంచాల కిషోర్‌తో కలసి ఫ్రీ యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్వాస, ప్రశాంతత శక్తి ప్రతి ఒక్కరికి అవసరమని, యోగ చేస్తే శ్వాస,శక్తి, ప్రశాంతత పెరుగుతుందని, ప్రతి



ఒక్కరు రోజు యోగ చేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఎదో ఒక సమయం లో ఒత్తిడికి గురైవుతరని, ఒత్తిడి నుండి వియుక్తి పొందాలంటే యోగ ఎంతోగాను ఉపయోగపడుతుందని తెలిపారు.మీ తోపాటుగా మీ కుటుంబ సభ్యులు, గ్రామంలోని ప్రజలకు యోగ పై పూర్తి అవగాహన కలిగించి అందరూ ప్రతి రోజు యోగ చేసుకుని విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా లో నెల రోజులు పాటు జిల్లా కేంద్రంతో పాటు కాణిపాకం, పులిగుండు, బోయకొండ, కాంగుంది ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి యోగాసనాలకు సంబంధించిన బొచ్చర్‌ను జిల్లా కలెక్టర్ విడుదల తరువాయి 4లో..

# ఆర్టీసీ బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలి

### ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి పెన్ పవర్ మే 27 :** జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని,ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపాలని సంబంధిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,తిరుపతి జిల్లా లోని అన్ని బస్సు డిపో మేనేజర్లకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జిల్లాలోని అన్ని బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,టాయిలెట్స్ నిర్వహణ, నీటి సౌకర్యం బాగుండాలని ఆదేశించారు. ప్రయాణికులు ప్రయాణించే బస్సులు అన్ని కండిషన్ లో ఉండేటట్లు చూసుకుంటా ఏదైనా మరమ్మత్తులు వచ్చిన వెంటనే మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో వేరే బస్సులను వేయాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత డిపో మేనేజర్లదే అని ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యార్థం, సూచిక బోర్డులను, బస్సు టైమింగ్ వివరాలను మరియు హెల్ప్ డెస్క్ ను ప్రతి బస్టాండు నందు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులకు అవసరమైన బస్సు సమయంలో పట్టిక అందుబాటులో ఉండాలని డ్రైవర్లు కండక్టర్లు చిరునవ్వుతో ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవాలని, ప్రయాణికులు కోరిన చోట వారిని దింపాలని తెలిపారు. బస్సులను క్రమం తప్పకుండ శుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే. ప్రతి బస్సు స్టేషన్ల నందు ప్రయాణికులు. త్రాగడానికి ఆర్ వో త్రాగునీరునే అందించాలని తెలిపారు. బస్ స్టేషన్లలో గల షాపులలో వుండే వస్తువులను ఎమ్మార్పీ ధరలకె అమ్మాలని, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మ రాదని ఆదేశించారు. ఆలా అమ్మిన దుకాణం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎదో ఒక సమయంలో అనుకోకుండా బస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తానాని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి శ్రీ కనితి వెంకట్రావు గారు తిరుపతి బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి రామచంద్ర నాయుడు తిరుమల డిపో మేనేజర్ శ్రీ విశ్వనాథం తిరుపతి డిపో మేనేజర్ శ్రీ బాలాజీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎఫ్ మోడల్ మెగా డిఎస్సీ పరీక్ష విజయవంతం



**కడప, పెన్ పవర్, మే 27 :** కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు లో సెంటర్స్ నిర్వహణ ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ కడప జిల్లా వ్యాప్తంగా ఆర్ఎస్ఎఫ్ నిర్వహించిన మోడల్ మెగా డిఎస్సీ పరీక్ష విజయవంతంగా జరిగిందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్, వెంకట సాయి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి అన్నారు. కడప వెంకట సాయి కోచింగ్ సెంటర్, ప్రొద్దుటూరు సృజన్ కోచింగ్ సెంటర్, జమ్మలమడుగు వివేకానంద జూనియర్ సెంటర్స్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆర్ఎస్ఎఫ్ నిర్వహించిన మోడల్ మెగా డిఎస్సీ పరీక్ష విశేష స్పందన వచ్చిందన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు అనేక ఉద్యమాలు ఆంధ్ర రాష్ట్రంలో నిర్వహించిన చరిత్ర ఆర్ఎస్ఎఫ్‌కు ఉందన్నారు ఫలితంగా నూతనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందే అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం డీఎస్సీ ఫైల్‌లో పెడతానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2024లో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ చైతన్య యాత్ర నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులకు పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిష్టార్థులైన అధ్యాపక బృందంతో పరీక్ష పేపర్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమం యువ న్యాయవాది సూర్య వంశీ యాదవ్, ఆర్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివ, నాయకులు వెంకట సుబ్బయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెలలో అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి పెన్ పవర్ మే 27 :** జూన్ 06, 20, 27వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రలంకారణ సేవ, అభిషేకం. జూన్ 03న, 08.00 - 10.30 గం.ల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జూన్ 07 నుండి 15వ తేదీ వరకు శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, 06వ తేదీన సాయంత్రం 6.30 గం.లకు అంకురార్పణ, 07వ తేదీ ఉదయం 7.30 గం.లకు ధ్వజారోహణం, సాయంత్రం పెద్దశేష వాహనం. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూన్ 10నగా సాయంత్రం 4.30 గం.లకు శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవం

## యోగా ద్వారా శక్తి ,ప్రశాంతత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్.. : ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి





**మైదుకూరు పెన్ పవర్ మే 27 :** యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరులో, ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆంగ్ల అధ్యాపకులు శ్రీ రాధా రామ్ యోగ యొక్క ప్రాముఖ్యత మరియు విశిష్టతలను విద్యార్థులకు వివరించి, ప్రతి దినం తప్పనిసరిగా యోగ, మెడిటేషన్ అభ్యాసం వల్ల మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతునిగా హాయిగా ఆనందంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు లేని జీవితం గడుపుటకు సహాయపడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఉన్నారని, ముఖ్యంగా ముప్పై సంవత్సరాలకే హృదయ సంబంధ వ్యాధులు, షుగర్ వ్యాధి, బిపి, స్థూలకాయం, సంతానం కలగకపోవడం వంటి అనేక సమస్యలు ఎక్కువ అవుతూ ఉన్నాయని, తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ లు భారతదేశంలో షుగర్ (చక్కెర వ్యాధి) క్యాపిటల్ గా ఆంధ్రప్రదేశ్ మారటం అతి దగ్గరలో ఉన్నదని గ్రహించిన ముఖ్యమంత్రివర్యులు యోగాంధ్ర మాసోస్తవాలను జరపటం శుభపరిణామం అని, విద్యార్థులు, అధ్యాపకులు ప్రతి వ్యక్తి యోగాను సుశిక్షులైన గురువు దగ్గర అభ్యాసం చేసి ప్రతి దినం తప్పనిసరిగా యోగా మెడిటేషన్ సాధన ద్వారా ఆరోగ్య ఆంధ్రగా మారవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు ప్రాణాయామ, సూక్ష్మ వ్యాయామాలు, మరియు వివిధ యోగాసనాలను చేయిస్తూ వాటి లాభాలను మరియు మెలకువలను గురించి అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, శివకృష్ణ, శివ, శ్రీ వర్ధన్, చంద్రాయుడు బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు



**శ్రీకాళహస్తి /పెన్ పవర్/ ప్రతినిధి/ మే 27 :** శ్రీకాళహస్తి టూటౌన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ నరసింహమూర్తి తెలిపారు. నిందితులు మురళీ (22), శ్యామ్ రాజ్ (21), సంజయ్ కుమార్ (22) ఒడిశా నుంచి తమిళనాడుకు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వారి 13 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా గంజాయిపై నిఘా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ధర్మవరం పట్టణంలో రాక్ గార్డెన్ ఏర్పాటుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారం



**ధర్మవరం, పెన్ పవర్ మే 27 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణానికి మరో అభివృద్ధి చిహ్నంగా నూతనంగా రాక్ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రిగారి ఆదేశాల మేరకు మంగళవారం పోతుకుంట కాలనీలో రాక్ గార్డెన్ ఏర్పాటుకు తగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, రాక్ గార్డెన్ ఏర్పాటుతో ధర్మవరం పట్టణం మరింత పచ్చదనంతో నిండిపోతుంది. ప్రత్యేకంగా వైద్య మరియు సుగంధ మొక్కల ప్రదర్శనతో ఈ తోటను ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దను న్నాము, అని అన్నారు. అలాగే ఇది నగర ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అందించడమే కాక, పర్యాటక ఆకర్షణగా మారున్నదని తెలిపారు. రాక్ గార్డెన్‌లో వైద్యపరమైన విలువ కలిగిన మొక్కలు, సుగంధ వృక్షాలు, నడక మార్గాలు, విశ్రాంతి మండపాలు, ప్రకృతి వాతావరణాన్ని అనుభవించే వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులు త్వరిత పూర్తి చేయాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



**తిరుపతి, పెన్ పవర్ మే 27 :** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా జాయింట్ కలెక్టర్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పిడిలు, సూళ్లూరుపేట , శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట ,పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించి భూసేకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సేకరణ పెండింగ్, రోడ్లు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవేలు తిరుపతి-తిరుత్తణి, సి.మల్లవరం-రేణిగుంట, నాయుడుపేట- తిరుపతి, పీలేరు - కాలూరు, రేణిగుంట-కడప లైన్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే రైల్వే ఓవర్ బ్రిడ్జిలు తిరుపతి, ఏర్పేడు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4 లేన్ల రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. రేణిగుంట, తిరుచానూరు రైల్వే లైన్‌లో భాగంగా భూ సేకరణకు సంబంధించిన పనులును సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఎస్ ఈ మధుసూదన్ రావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ సురేంద్ర నాయుడు నేషనల్ హైవే పిడిలు చెన్నై నెల్లూరు తిరుపతి రవీంద్రరావు, వెంకటేశ్వర్లు, వెంకట చలపతి,నేషనల్ హైవే కాంట్రాక్టర్లు, జి సెక్షన్ పర్యవేక్షకులు,సంబంధిత మండలాల తాసిల్దారు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి... : జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య



**కర్నూలు పెన్ పవర్ మే 27 :** యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యోగాంధ్ర-2025, యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాల ప్రచారం గురించి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కి సూచించారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించు కొనుటకు మన జిల్లాలో యోగ కేంపేన్ నిర్వహించుకుంటున్నామని, ఈ యోగా క్యాంపెయిన్ నెలరోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో కొంతమంది మాత్రమే యోగ పై అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన కల్పించడం అవసరమన్నారు. యోగా అనేది రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలకు కూడా వ్యాప్తి చెందాలని, అందరూ యోగా ను నేర్చుకొని వారి జీవితంలో ఒక భాగం చేసుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కొరకే యోగా గురువుల చేత దాదాపు 300 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు మండల స్థాయి లోని ట్రైనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన జిల్లాలో దాదాపుగా 6800 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వీరు దాదాపు 10 లక్షల మంది జనరల్ పబ్లిక్ కి శిక్షణ ఇస్తారన్నారు, అంటే మన జిల్లాలో 10 లక్షల మంది యోగా నేర్చుకుని, యోగా చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ద్వారా యోగ పై ప్రజలకు విస్తృత ప్రచారం భవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె వి ఆర్ ప్రసాద్, సైకాలజిస్ట్ జ్యోతిర్మయిలు కార్యక్రమానికి హాజరైన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు యోగా గురించి అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, మెప్మా పీడీ నాగ శివ లీల, జిల్లా రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,సోషల్ మీడియా ఇన్ఫ్లసర్స్ రాజు, రంగస్వామి, రామాంజనేయులు, ఎస్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.



## జైలు జీవితం పరివర్తనకు ఒక అవకాశం : జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 27 :** జిల్లా జైలు యొక్క భద్రత దృష్ట్యా మంగళవారం జిల్లా ఎస్పీ ఒంగోలులోని జిల్లా జైలును సందర్శించారు. జిల్లా కారాగారం పరిసరాలను, ఖైదీల గదులు, జైలు హాస్పిటల్ , తదితర అన్ని ప్రదేశాలను జిల్లా ఎస్పీ తిరిగి పరిశీలించారు. అనంతరం జైలులో అంతర్గత భద్రతపై జైలు అధికారులకు, సెక్యూరిటీ రివ్యూ కమిటీ అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైలులో ప్రస్తుతం ఉన్న భద్రతా వ్యవస్థ, భవిష్యత్తులో తీసుకోబోయే చర్యలు మరియు ఇతర విషయాలపై చర్చించి పలు సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జైలు భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అత్యున్నత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన భద్రత నడుమ జైలు నడిచేలా అన్నిముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా జైలుతో పాటు జిల్లాలోని సబ్ జైళ్లలో రిమాండ్ లో ఉన్న ఖైదీలను తరలించే సమయంలో పోలీస్, జైలు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, జైళ్లలో భద్రతా లోపాలు తలెత్తకుండా అవసరమైన, అదనపు సిబ్బంది ఉండేలా చూసుకోవాలన్నారు. ఖైదీల గదులు, సాధారణ ప్రాంతాలు, సందర్శకుల గదులు, సిబ్బంది ప్రవేశ ద్వారాల వద్ద క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా, ఖైదీలు అక్రమ వస్తువులు జైలులోకి చేరకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఖైదీలతో సందర్శకుల భేటీని నిబంధనల ప్రకారం మాత్రమే అనుమతించాలన్నారు. మహిళా ఖైదీలకు ప్రత్యేక భద్రత ఉండేలా చూడాలని, జైలు పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని, ఎటువంటి భద్రతా సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఎస్పీ సూచించారు. ఖైదీలకు పునరావాస కార్యక్రమాలు, వృత్తి నైపుణ్య శిక్షణ అందించాలని, తద్వారా వారు జైలు నుండి విడుదలైన తర్వాత గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి తోడ్పాటు లభిస్తుందన్నారు. ఖైదీల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన సత్ప్రవర్తనా చర్యలపై జైలు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట జైలు సూపరింటెండెంట్ పి. వరుణా రెడ్డి, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, జిల్లా జైలర్ రమేష్, యం.శ్రీనివాసరావు, యన్.శ్రీనివాసరావు, కారాగార వైద్యాధికారి డా. యస్.వి. యస్.బ్రహ్మతేజ, తదితరులు ఉన్నారు.

## యోగాతో శ్వాస, శక్తి, ప్రశాంతత : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**(3వ పేజీ తరువాయి)** చేశారు.అనంతరం యోగ గురువు చెప్పిన విదంగా అందరూ యోగ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పి డి.శ్రీదేవి, ఈఓఆర్‌డి ఓ.భవాని,డి యం&హెచ్ ఓ.డాక్టర్ సుధారాణి,దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ చిట్టెమ్మ,డి ఎస్ ఏ.బాలాజీ,బి.సి.సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, తవణం పల్లి మండల తహశీల్దార్ సుధాకర్, గ్రామ సర్పంచ్ శాంత సాగర్ రెడ్డి, యోగ గురువు శ్రీనివాసులు నాయుడు. కాణిపాకం ఆలయ, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు ముమ్మరం

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి
### పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయండి
### స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టండి
### యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ మే, 27 :** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ఐహెచ్హెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఎంఆర్సిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్సి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు ఒక చిన్న పిట్ ను తవ్వించి చెత్తంతా ఒకచోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడా ట్యాంకుపై వ్రాయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిస్టరు కూడా నిర్వహించి చుట్టుపక్కల ఉన్న ప్రజలచే సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికపుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుండి 120 కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నది కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నీటి పరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తచెదారం ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో డయేరియాను నివారించడానికి గాను ఇన్లైన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా కూడా దగ్గరలోని పిహెచ్సి/సిహెచ్సి చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 1971 మంజూరు చేసామని అందులో ఇంకా 930 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓఆర్డిలు, ఎంఆర్సిలను కలెక్టర్ ఆదేశించారు. సోక్ పిట్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని చాగలమర్రి, మిడ్తూరు మండలాల్లో ఎక్కువగా అనుమతలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు సంబంధించి కొత్తగా బిసి వసతి గృహాలకు 27, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు 28, ఇతర పర్యాటక ప్రాంతాల్లో 8 మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో నిర్మించాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి 5,777 కేటాయించడం జరిగిందని అందులో 2,223 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని పెండింగ్ ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వాటర్ క్వాలిటీ రిజెక్టెడ్ రికార్డ్స్ కు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఎల్హెచ్పి లాగిన్ లో వచ్చిన వివరాలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చూడాలన్నారు. అదే విధంగా ఈఓఆర్డిలు ఒక గ్రామాన్ని తనిఖీ చేసి మరుసటి సమావేశం నాటికి పిఆర్ వన్ యాప్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటి వరకు 68 స్థలాలు గుర్తించాలని సదరు విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్రకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రతి నెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాలలో గోడకు థీమ్ ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రాకు సంబంధించి జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉద్యోగులందరూ తప్పనిసరిగా యోగాంధ్ర యాప్‌లో రిజిస్టర్ కావాలని కలెక్టర్ ఈఓఆర్డిలను ఆదేశించారు. అనంతరం పిఆర్ వన్ యాప్‌ను ఓపెన్ చేసి అందులో ఈఓఆర్డిలు నమోదు చేయాల్సిన అంశాలపై కలెక్టర్ పరిశీలించారు.

## భోజన దాత బోయళ్ళ నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన చైతన్య రెడ్డి, రిటైర్డ్ టీచర్ కృష్ణమోహన్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27 :** చంద్రశేఖరపురం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 మరియు 1990-91 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో జూన్ 1న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ సమావేశం నిర్వహించుకున్న సందర్భముగా పూర్వ విద్యార్థి మరియు భోజన దాత బోయళ్ళ నారాయణరెడ్డికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ ఆహ్వాన పత్రికను పూర్వ విద్యార్థులు చైతన్య రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవంలో పాల్గొనుచున్న అందరికీ భోజన సదుపాయం కల్పిస్తున్న బోయళ్ళ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను కలసిన టిడిపి నేత పొట్లపూడి రాజేష్



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 27 :** కడపలో మంగళవారం ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను నాయుడు పేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పొట్లపూడి రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలతో కలసి పోట్లపూడి రాజేష్ కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను కలిశారు.

## మహానాడుకు బయలుదేరిన పేట టిడిపి నేతలు



**నాయుడు పేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 27 :** కడపలో మంగళవారం ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ మూడు రోజులు పండగ మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు నాయుడుపేట పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఉదయం ప్రత్యేక టెంపో లో బయలుదేరి వెళ్లారు. కడప మహానాడుకు బయలుదేరిన వారిలో తెలుగు దేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్,పలుకూరు ముత్యాలయ్య, జివిఆర్ నాయుడు, జువ్వలపాటి మస్తాన్, బల్లి ముత్యాలయ్య, కమలాకర్, వెంకటరాజు, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.


## డీలర్ శేషారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 27 :** నాయుడు పేట పట్టణంలోని బీ.ఎమ్.ఆర్ నగర్ కు చెందిన డీలర్ శేషా రెడ్డిని మంగళవారం సూళ్లూరు పేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పరామర్శించారు.డీలర్ శేషారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్సలు చేయించుకుని తణ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివెటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి శేషారెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు.శేషారెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట నాయుడుపేట పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు షేక్.షబ్బీర్,పాలేటి నాగార్జున,దారా రవి, వైసీపీ నాయకులు గంధవల్లి సిద్దయ్య,పేర్నాటి రాహుల్,పేట చంద్రారెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి,పలువురు నాయకులు ఉన్నారు.

## వైయస్సార్ ప్రతిమలు చుట్టూ ఉన్న తోరణాలను వెంటనే తొలగించాలి

### అధికారులకు వైసీపీ నాయకులు వినతి





**పులివెందుల: పెన్ పవర్ మే 27 :** ప్రజల ఆరాధ్య దైవం అయిన వైయస్ఆర్ విగ్రహాలు కనపడకుండా పచ్చ తోరణాలతో టీడీపీ శ్రేణుల దుశ్చర్య... కడప పట్టణంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని సాకుగా చూపుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పులివెందుల ప్రాంతం లో విచ్చలవిడిగా జెండాలు తోరణరాలు కడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. దివంగత నేత పులివెందుల ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిమల చుట్టూ నీచ రాజకీయాలకు తెరలేపుతూ తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన పసుపు తోరణాలు జెండాలు ఏర్పాటు చేసి కనిపించకుండా చేసి పులివెందుల ప్రజల, వైఎస్సార్ అభిమానుల మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఈ దుశ్చర్యల వలన ప్రజలు, పార్టీ శ్రేణులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. అని పులివెందుల ప్రాంతం లో వైఎస్సార్ ప్రతిమల చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలను, తోరణాలను వెంటనే తొలగించి ఆహ్లాదకర వాతావరణానికి నాంది పలకాలని డీఎస్పీ, మునిసిపల్ అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర మాజీ చైర్మెన్ రసూల్,పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ హాఫీజ్, వైసిపి సీనియర్ నాయకులు కోడి రమణ ఇతర వైసీపీ నాయకులు హరి, జహీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్, ప్రథమ చికిత్సపై అవగాహన : డాక్టర్ శివరామకృష్ణారెడ్డి





**తిరుపతి, పెన్ పవర్ మే27 :** ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం 2025 నాడు అమర హాస్పిటల్ బృందం సిపిఆర్ మరియు ప్రాథమిక ప్రథమ చికిత్స శిక్షణను విజయవంతంగా స్థానిక తిరుపతి రవాణా శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణ వలన సాధారణ ప్రజలు, ప్రొఫెషనల్ డ్రైవర్లు మరియు విద్యార్థులలో ప్రాణాలను రక్షించే అత్యవసర ప్రతిస్పందన నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా ప్రాథమికంగా ప్రాణాపాయ రక్షణ కలుగుతుంది. ఈ సంవత్సరం వేడుకల థీమ్, "మీ అత్యవసర సంరక్షణను అందించడం గర్వంగా ఉంది", ప్రపంచవ్యాప్తంగా అత్యవసర సంరక్షణ నిపుణులు అందించే అచంచలమైన అంకితభావం మరియు కీలకమైన సేవలకు గుర్తింపు ఈ ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం గా పరిగణించబడిందని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ తెలియజేశారు. వైద్యులు శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇది ఒక అత్యవసర ప్రక్రియ, ఇది గుండె మరియు ఊపిరితిత్తుల పనితీరు ఆగిపోయినప్పుడు, ఆక్సిజన్ అందించడం ద్వారా ప్రాణాలు కాపాడటానికి ఉపయోగించబడుతుందని అన్నారు ఇది గుండె ఆగిపోయినప్పుడు లేదా ఊపిరి ఆగిపోయినప్పుడు చేయబడే ప్రక్రియ అని ఇది స్పందించని వ్యక్తికి పునరుజ్జీవనం చేయడానికి ఉపయోగించబడుతుందని అన్నారు.

**సిపిఆర్‌లో రెండు ప్రధాన భాగాలు ఉన్నాయి :**

**ఛాతీ కుదింపులు :** ఇవి గుండెను మళ్లీ పని చేయటానికి సహాయపడతాయి.

**కృత్రిమ శ్వాస :** నోటి నుండి నోటితో లేదా బ్లూ బల్బ్ ద్వారా శ్వాస పంపడం ద్వారా ఊపిరితిత్తులకు ఆక్సిజన్ అందించడానికి ఇది ఉపయోగించబడుతుంది. అత్యవసర సమయంలో గుండెకు నిమిషానికి 100-120 కుదింపులు (కంప్రెషన్లు) ఇస్తూ రెండు అంగుళాలు కంప్రెషన్ డెప్త్ ఉండాలని నోటి ద్వారా శ్వాస ఇచ్చే విధానాన్ని ఆచరణాత్మకంగా ప్రదర్శన ద్వారా తెలియచేశారు. డ్రైవర్లతో ముఖాముఖి వారి సందేహాలు నివృత్తి చేశారు. పలురు డ్రైవర్లతో సిపిఆర్కార్యక్రమం చేయించారు.ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికా నాజ్, పరిపాలన అధికారులు శ్రీనివాసరావు విజయ ప్రశాంతి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు, భారీ వాహన డ్రైవర్లు, కళా శాల విద్యార్థులు మరియు రోడ్డు రవాణా శాఖ నుండి పరిపాలనా సిబ్బందితో సహా మొత్తం 120 మంది ఈ సెషన్‌లో పాల్గొన్నారు. డాక్టర్ శివరామ కృష్ణ రెడ్డి ప్రదర్శనలను నిర్వహించారు. అమరా హాస్పిటల్ ప్రజారోగ్య విద్యను ముందుకు తీసుకెళ్లడానికి, కమ్యూనిటీ-స్థాయి అత్యవసర సంసిద్ధతను బలోపేతం చేయడానికి కట్టుబడి కట్టుబడి ఉన్నదని డాక్టర్ శివరామ కృష్ణారెడ్డి తెలియజేశారు.


## వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు ఎం.శ్రీలత



**అనంతపురం పెన్ పవర్ మే 27 :** జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు ఎం శ్రీలత, సభ్యుడు బి గోపీనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాల మేరకు ఎమ్మార్పీ ధర కన్నా అధికంగా వసూలు చేశారని దాఖలైన రెండు వేర్వేరు ఫిర్యాదులలో ప్రతివాదులు 50 వేల రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధికి మొత్తం లక్ష రూపాయలను చెల్లించారు. అనంతపురం పోస్టల్ శాఖ క్వార్టర్లలో నివసిస్తున్న జీ రమేష్ బాబు దాఖలు చేసిన రెండు వేరు వేరు ఫిర్యాదులలో వినియోగదారునికి పరిహారం చెల్లించటంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధికి 50000 రూపాయలు చొప్పున చెల్లించాలని వినియోగదరుల న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయటం విశేషం. ఫిర్యాదుదారుడు జీ రమేష్ బాబు, 05.06.2023న తన ద్విచక్ర వాహనం కోసం "టర్న్ సిగ్నల్ ల్యాంప్ " ను రామచంద్ర నగర్ లోని ఒక ప్రైవేట్ సంస్థ లో కొనుగోలు చేశాడు.

ప్యాక్‌పై ఎంఆర్‌పి రూ.143/- మాత్రమే (అన్నీ పన్నులతో కలిపి) ఉండగా బిల్లులో రూ.159/- వసూలు చేశారని ఫిర్యాదిదారు నిరూపించడంతో MRP కంటే ఎక్కువ వసూలు చేసిన కారణంగా ఫిర్యాదిదారుకు అదనంగా వసూలు చేసిన రూ.16/- తిరిగి చెల్లించాలనీ మానసిక వేధింపులకు పరిహారంగా రూ.10,000/- న్యాయ ఖర్చుల కోసం రూ.3,000/- చెల్లించాలనీ ఆదేశిస్తూ, అదనంగా జరిమానాగా లిరూ.50,000/-లిను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి చెల్లించాలనీ జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా రామచంద్ర నగర్ లోని ఒక దుకాణ సంస్థలో కొనుగోలు చేసిన వస్తువు సంతూర్ Handwash ధర 60 రూపాయలు కాగా 68 రూపాయలు వసూలు చేశారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. కంప్యూటర్లో నమోదైన ధరల ఆధారంగా వసూలు చేశామని, పాత కవర్ దాఖలు చేసి అక్రమ ఆర్జన కోసం అర్జీ దాఖల చేస్తున్నారని సదరు సంస్థ బదులిచ్చింది. ఆధారాలన్నీ అధిక మొత్తాన్ని వసూలు చేసినట్టు రుజువు చేయటంతో ఫిర్యాదుదారునికి వసూలు చేసిన అధిక మొత్తాన్ని తిరిగి చెల్లించడంతోపాటు 10,000/-రూపాయలు మానసిక వేదనకు, 3000/బి రూపాయలు న్యాయ ఖర్చులకు చెల్లించాలని ,అదనంగా నిర్ణయించిన ధర కన్నా అధికంగా వసూలు చేసిన నేరం కింద 50వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి చెల్లించాలని కమిషన్ ఆదేశించింది. ఈ రెండు ఫిర్యాదులలోను ప్రతివాదులు ఫిర్యాదు దారుడికి నష్టపరిహారాన్ని చెల్లించినట్టుగా తెలియజేశారు. అదనంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విధించిన 50 వేల రూపాయలు ను వినియోగదారుల కమిషన్ లో డిపాజిట్ చేశారని,వెంటనే ఆ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేస్తామని కమిషన్ అధ్యక్షులు ఎం శ్రీలత పేర్కొన్నారు.

## జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్ధవంతం : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పెన్ పవర్ మే 27 :** జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలంలోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో పక్కా గృహాలు, రోడ్లు, జల జీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఆయుష్మాన్ కార్డులు, అంగన్వాడీ సెంటర్ల ఏర్పాటు, ఎల్‌పిజి కనెక్షన్లు, వ్యవసాయ, విద్యుదీకరణ, హాస్టళ్ల ఏర్పాటు, ఆయుష్ శాఖ ద్వారా పోషణ వాటికలు, నైపుణ్య అభివృద్ధి, నూతన వ్యవసాయ విధానాలకు ప్రోత్సాహం, పశు సంవర్ధక కార్యక్రమాలు, మత్స్య సంపద అభివృద్ధి, ఇంటర్నెట్ సేవలు తదితర అభివృద్ధి పథకాలను అమలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.. జూన్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, 17 శాఖల ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి జెడ్పి సీఈవో నాసారరెడ్డి హౌసింగ్ పీడీ చిరంజీవి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డ్వా మా పీడీ వెంకటరమణయ్య, ఎల్ డి ఎం రామచంద్రరావు, డిఎంహెచ్వో శాంతి కళ, ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఎస్ ఓ రఘువీర్, డిఎం సివిల్ సప్లైస్ నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు మరియు ఓపెనర్ జైలు విసిట్ చేసిన సీనియర్ సివిల్ జడ్జి





**అనంతపురం పెన్ పవర్ 27 :** అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ నూతనంగా వచ్చిన ఎన్.రాజశేఖర్ జిల్లా జైలును మరియు ఓపినర్ జైలను తనిఖీ చేశారు. డిస్టిక్ జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడారు. అక్కడ అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఖైదీలకు అందుతున్న వైద్య సేవలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు న్యాయ సలహాలు, వారికి అందుతున్న న్యాయ సేవలు గురించి వివరించారు ఖైదీల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆవరణ అంతా కలియదిగిరి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన వెంట అధికారి జిల్లా జైలు సిబ్బంది ఉన్నారు.

## ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్లకు విద్యుత్ కనెక్షన్స్ అందించాలి

- ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను మరింత పెంచాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ మే 27 :** కళ్యాణదుర్గం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి మంగళవారం సాయంత్రం పంచాయతీ సెక్టర్, ఉపాధి హామీ పథకం, యోగాంధ్ర క్యాంపెయిన్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా పిడి, జెడ్పీ సీఈఓ, డిపిఓ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్, డీఎల్డీవోలు, డిఎల్పిఓలు, ఈవోఆర్డీలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్లకు విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని, షెడ్లకు పెండింగ్ ఉన్న విద్యుత్ కనెక్షన్స్ అందించడంలో పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను మరింత పెంచాలని, వర్షాకాలం మొదలవుతున్న నేపథ్యంలో త్వరితగతిన ఉపాధి పనులను చేపట్టాలన్నారు. ఫారంపాండ్స్ ని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ కు సంబంధించి నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర క్యాంపెయిన్ కి సంబంధించి రిజిస్ట్రేషన్స్, సర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

**యోగాంధ్ర సర్వే తనిఖీ :** కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయం వద్ద యోగాంధ్ర రిజిస్ట్రేషన్ సర్వేని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఇంటి వద్ద ఏం చేయగలుగుతారో అలాంటి ఆసనాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా యోగా చేయడం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు సచివాలయ ఉద్యోగులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు బయలుదేరిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 27 :** కడపలో మంగళవారం ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నాయుడుపేట పట్టణంలోని తన నివాసం వద్ద నుండి దొరవారి సత్రం టిడిపి నాయకులతో కలిసి బయలుదేరి వెళ్లారు.ఆయన వెంట దొరవారిసత్రం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, పలువురు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మహానాడును విజయవంతం చేయండి : బొజ్జలసుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ /ప్రతినిధి/ మే 27 :** కడపలో 27 28 29 తేదీల్లో కడపలో జరుగనున్న తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని టీడీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక పీఆర్ అతిథి గృహం వందు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో ఆయన మాట్లాడు రూ. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కరువలో జరుగనున్న మహానాడుకి నియోజక వర్గంలోని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం నుంచి వచ్చే ప్రజలకు ప్రయాణ సౌకర్యాలతో పాటు అక్కడ వసతి సౌకర్యాలు మరల తిరుగు ప్రయాణంలో రవాణా సౌకర్యాలు తన ఖర్చులతోనే భరిస్తానని కాబట్టి నియోజక వర్గంలోని ప్రజలందరూ మహానాడులో పాల్గొనాలని నియోజకవర్గంలోని ప్రజలకు పిలుపునిచ్చారు. మహావాడు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు భవిష్యత్తు కార్యాచరణ పై దశ దిశ నిర్దేశాలు జారీ చేస్తారని ఇలాంటి మహానాడు పండుగను ప్రజలంతా పాల్గొని తమ నాయకుడు చంద్రబాబు నాయుడు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి మరి సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవలసిందిగా కోరారు అలవారు అధర్మాన్ని రూపుమా వడానికి ధర్మాన్ని కాపాడడానికి శ్రీరాముడు ఏ విధంగా రావణాసురుని హతమార్చి లంకలోని ప్రజలకు ఏ విధంగా స్వేచ్ఛను కలిగించారో అదేవిధంగా నేను ప్రతిపక్ష నాయకుడి కబంధహస్తాల్లో ఇరుకొని బాధపడుతున్న కడవ ప్రజలకు నేడు తమ నాయకుడు వార్తా చంద్రబాబునాయుడు రాముడిలా అక్కడ ప్రజలను కాపాడి కడవ ప్రజలకు స్వేచ్ఛ వాతావరణంలో బ్రతికే విధంగా ఈ మహానాడు కార్యక్రమం నిర్వహింపబడుతుందని, ఇలాంటి మహోన్నత పండుగకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమం



**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి /మే 27 :** భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న నెహ్రూ జన్మదిన వేడుకలను తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పేదలకు అన్నదానం చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు హాజరై నెహ్రూ ,ఘన నివాళులు అర్పించడం జరిగినది. వారు మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళిక రూపకర్త స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ నేటి యువతరానికి ఆదర్శప్రాయులు అని, నాడు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి ఏకైక వ్యక్తి నెహ్రూ కొనియాడారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ బాలలు, యువకులు విద్యను అభ్యసించాలని బాలలకు నిర్బంధ విద్యను, ఉచిత ప్రాథమిక విద్యను, భారతదేశ భవిష్యత్తు యువకులే అని మెడికల్ కాలేజీలు,ఐఐటి కాలేజీలు రూపకర్త వారేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్,జిల్లా ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీను గౌడ్,గౌస్ బాషా,ఖలీల్,బాబు,మురళి, పాల్గొన్నారు.

## కడప నగరంలో వైసిపి నాయకులు నిరసన





**కడప పెన్ పవర్ మే 27 :** కడప నగరంలో మహానాడు సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాలకు సర్కిళ్లకు మరియు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ తోరణాలు మరియు జెండాలు కట్టిన సందర్భంగా కడప నగరంలోని వన్ టౌన్ పోలీస్ పెద్ద పోస్ట్ ఆఫీస్ దగ్గర గల వైయస్సార్ విగ్రహం వద్ద పాలభిషేకం మరియు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్స్ సభ్యులు,డివిజన్ ఇన్చార్జిలు,అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాలు, వైఎస్ఆర్సిపి నాయకులు, నాయకురాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ చిత్రపటానికి క్రోవోత్తుల నివాళులు

### స్వాతంత్ర్య భారతదేశ మొదటి ప్రధాన మంత్రి



**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి/ మే 27 :** శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రియాంక గాంధీ సంఘటన్ కార్యాలయంలో ప్రియాంక గాంధీ సంఘటన ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా చాచా నెహ్రు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని అని ఆయన భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడని చెప్పారు ఆయనకు పండిత్‌జీ గా, ప్రాచుర్యం పొందిన రచయిత, పండితుడు, చరిత్రకారుడు అని చెప్పారు. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ–గాంధీ కుటుంబానికి ఈయన మూల పురుషుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ అన్సర్ ,షేక్ కరీముల్లా, షేక్ మహబూబ్ బాషా, కె భాస్కరరావు, హథాన్ అల్తాఫ్, షేక్ బబ్లు, షేక్ జిలాని భాష, షేక్ చాంద్ బాషా, సురేష్ గౌడ, షేక్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి పులి పోస్టర్‌ను, ఆడియో క్యాసెట్‌ను ఆవిష్కరించిన డా.తులసి రెడ్డి



**కడప పెన్ పవర్ మే 27 :** విశాఖపట్నంకు చెందిన తెలుగు శక్తి అధ్యక్షుడుబీవీ రాము బొబ్బిలి పులి పోస్టర్ ను,ఆడియో క్యాసెట్ ను రూపొందించారు. ఈ పోస్టర్‌ను, క్యాసెట్‌ను మంగళవారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఆవిష్కరించారు. బీవీ రాము ప్రయత్నం విజయవంతం కావాలని తులసి రెడ్డి ఆశీర్వదించారు. సమాజ శ్రేయస్సు కోసం తాను ఈ ప్రయత్నం చేస్తున్నట్లు రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో కడప అడ్వకేట్ బాలి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రమణ, నాగరాజు,వేమయ్య, వేమారాజా,దేవత నాగరాజు, వినయ్, బిజెపి నాయకులు తిరుపేల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి..

**గిద్దలూరు పెన్ పవర్ మే 27 :** గిద్దలూరు లోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి కార్య క్రమం నిర్వహించారు



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది డి.సిద్దయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పింరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరి విరేశలింగం గొప్ప సంఘసంస్కర్త బహుముఖ ప్రజ్ఞాశాలి బాల్య వివాహాల నిర్మూలన కోసం ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త యని మూఢనమ్మకాలపై యుద్ధం ప్రకటించిన కలియుగ యోధులు కందుకూరి వీరేశలింగం పంతులు అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తగా రచయితగా వీరేశలింగానికి అనేక లక్షణాలున్నాయి. అవసరమైతే చిరిగిన చోక్క తోడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే గొప్ప నినాదం చేశారని బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడుతూనే వితంతు వివాహాలకు పిలుపునిచ్చారని దేశంలో మొట్టమొదటి వితంతు వివహం ఆయనే జరిపించారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్. ప్రసన్న కుమారి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. రామిరెడ్డి పారా లీగల్ వాలంటీర్ ఏ. మధుసూదన్ రావు యువ ప్రగతి పథం వ్యవస్థా పకులు ఎస్.డి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య




**అనంతపురం, పెన్ పవర్ మే,27 :** యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్య సిద్ధిస్తుందని అనంతపురం జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకొని జేఎన్టీయూ బాస్కెట్బాల్ మైదానంలో జేఎన్టీయూ సిబ్బందితో కలిసి యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగాంధ్ర- 2025 మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా తమ సిబ్బందితో కలిసి యోగాసనాలు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామం చేయడమే మర్చిపోవడం జరుగుతోందన్నారు.ఇందువలన అనేక వ్యాధులకు గురికావాల్సి వస్తోందన్నారు. యోగ సాధన ద్వారా అపార ప్రయోజనాలు కలుగుతాయన్నారు. యోగ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును సమతుల్యం చేయడానికి దోహదపడుతుంద న్నారు. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదని శారీరక దృఢత్వం ప్రశాంతత మరియు మనశ్శాంతిని అందించడానికి సహాయపడుతుంద న్నారు. ప్రతిరోజు యోగా చేయడం నిత్య కృత్యంగా మార్చుకోవాలన్నారు. తద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులు కృష్ణమూర్తి, గురు రాజారావులు కార్యక్రమంలో హాజరైన వారితో యోగాసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఎన్ మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ రమణయ్య, జెఎన్టియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలిసిన 104 ప్రతినిధులు





**తిరుపతి పెన్ పవర్ మే 27 :** అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ను104 నిర్వహణ సంస్థ భవ్య కంపెనీ నుండి ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు 104 రీజనల్ మేనేజర్ ఖలీమ్ 104 జిల్లా మేనేజర్ శేష సైనా రెడ్డి ఎగ్జిక్యూటివ్ రాజేష్, రాకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అదే విధంగా మొబైల్ మెడికల్ యూనిట్ను సందర్శించారు రోగులు వారి సిబ్బందితో మాట్లాడి 104 లో వైద్య సేవలు గురించి చర్చించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బాలకృష్ణ నాయక్ తనను కలిసి వారికి వైద్య సేవలకు సంబంధించిన పలు సూచనలు చేశారు.

## “యోగ”తో మానసిక వికాసాన్ని పొందవచ్చు : ఎంపీడీవో ప్రమీల రాణి



**పెళ్లకూరు,పెన్ పవర్ ప్రతినిధి, మే 27 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం మూడు సచివాలయలు పుల్లూరు, కలవ కూరు, పాలచూరు ఈ మూడు సచివాలయంలో గాను నెల్లుబల్లి జడ్పీ హైస్కూల్‌ను హెడ్ కోటర్ గా నియమించారు జవరాల్ మోడల్ ఆఫీసర్ గా ఎంపీడీవో ప్రమీల రాణి ను నోడల్ ఆఫీసర్‌గా టి.సరళ కుమారి పిడిను నియమించారు వీరిద్దరిని ఎంఓటి గా ఇచ్చి వీరు టి ఓ టి యోగేంద్ర ట్రైనింగ్ ఇచ్చేదానికి నియమించారు టిఓటి నుండి గ్రామములో ఉన్న చిన్నపిల్లలకి గాని 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలు పిల్లల గాను మరియు పెద్దవారికిగాని వారు యోగాంధ్ర ట్రైనింగ్ నియమిం చారు మానవ మనుగడలో భాగంగా మానసిక వికాసం పెంపొందించుకోవడానికి యోగ ఎంతో దోహదపడుతుందని ఎంపీడీవో ప్రమీల రాణి అన్నారు. జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంపై పెళ్లకూరు మండలంలోని నెల్లుబల్లి సచివాలయంలో ముందుగా అధికార యంత్రాంగానికి మరియు ప్రజలకు మంగళవారం పలు గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక స్థిరత్వానికి యోగాను నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూ పాటించాలని అన్నారు.అప్పుడే మన ఆరోగ్యం మన అదుపులో ఉంటుందని ఆయన సూచించారు. ఈ యోగాకు వయోపరిమితి లేదని,బాలల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు పాటించవచ్చని ఆయన అన్నారు. అలాగే మండల పరిధి పుల్లూరు, కలవకూరు, పాలచురు సచివా లయాల స్థానిక అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. ఇందులో భాగంగా యోగ ఎంఎల్ హెచ్ పి లు హాజరై యోగ ఏలా చేయాలనే విధానం ద్వారా పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రమీల రాణి , టి.సరళ కుమారి పీడీ, సెక్రెటరీలు అచ్చయ్య, శ్రీహరి, జేఈ



బాలాజీ, సర్పంచ్ కమలమ్మ, పుల్లూరు, కలవకూరు, పాలచురు సచి వాలయాల్లో ఉన్న పంచాయితీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెహ్రూ గొప్ప దేశ భక్తుడు, దార్శనికుడు, నవభారత నిర్మాత స్వర్గీయ పండిట్ నెహ్రూ



**వేంపల్లి పెన్ పవర్ మే 27 :** స్వాతంత్ర్య సమర యోధుడు,భారత తొలి ప్రధాని,ఏఐసీసీ మాజీ అధ్యక్షులు,భారత రత్న స్వర్గీయ పండిట్ నెహ్రూ 61 వ వర్ధంతిని మంగళవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆగర్భ శ్రీమంతుడు,ఉన్నత విద్యా వంతుడు అయినప్పటికీ గాంధీజీ పిలుపు మేరకు నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమంలో దూకి సహాయ నిరాకరణ,ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. తొమ్మిది సార్లు జైలుకు వెళ్లి తొమ్మిది సంవత్సరాలు దుర్భర జైలు జీవితం గడిపాడు. జైలులో వున్నప్పుడే తండ్రి,తల్లి,భార్య చనిపోయారు. జైలులో వున్నప్పుడే గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ,ది ఆటోగ్రాఫీ,డిస్కవరీ ఆఫ్ ఇండియా అనబడే మూడు విశిష్టమైన గ్రంధాలు వ్రాశాడు. ఏఐసీసీ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేశారు. 17 సంవత్సరాలు దేశ ప్రధానిగా నవ భారత నిర్మాణానికి కృషి చేశారు. సాగునీటి ప్రాజెక్టులను,కర్మాగారాలను ఆధునిక దేవాలయాలుగా వర్ణించారు. IIT,IIM,AIIMS,LIC, ISRO లాంటి అనేక ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు స్థాపించాడు.పంచశీల ప్రబోధకుడు పంచవర్ష ప్రణాళిక ల ప్రాణ దాత.అలీన ఉద్యమ పితామహుడు. ఆయన ప్రతిష్టను తగ్గించాలని కొందరు బిజెపి నాయకులు ప్రయత్నించడం దురదృష్టకరం.

ఆకాశం మీద ఉమ్మి వేస్తే అది తిరిగి తమ ముఖం మీదనే పడుతుందన్న నగ్న సత్యాన్ని నెహ్రూ విమర్శకులు గ్రహిస్తేమంచిదని తులసిరెడ్డి హితవు పలికారు.

**కందుకూరి వీరేశలింగంకి నివాళి :** స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులు 106వ వర్ధంతిని మంగళవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కందుకూరి గొప్ప సంఘ సంస్కర్త,స్త్రీ జనోద్ధారకుడు,తెలుగు భాషోద్ధారకుడని తులసి రెడ్డి ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలోతెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రాము,అడ్వకేట్ బాలి రెడ్డి,పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్,అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,వేమా రాజా,వేమయ్య,నాగ రాజు, రమణ, వినయ్,తిరుపేల్ రెడ్డి,దేవత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుణాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : పామూరు సిఐ ఎం.భీమానాయక్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27 :** చంద్రశేఖరపురం పట్టణంలోని వడియరాజులనగర్ లో వెలసిన రాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాల మహోత్సవము ను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పామూరు సిఐ ఎం భీమా నాయక్ తెలిపారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఎస్పురం గ్రామ పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు ఈనెల 30వ తేదీ నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు జరిగే తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఒకరికొకరు ఘర్షణకు పాల్పడకుండా శాంతియుతంగా తిరుణాల జరిగే విధంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు ఎవరైనా అల్లర్లకు పాల్పడినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మనల్ని ఆకర్షించే వికర్షించే మన కోరికలు మన ఇష్టా ఇష్టాలు



**కడప పెన్ పవర్ మే 27 :** నిజమైన మరణం కంటే ముందుగానే మరణ భయం మనల్ని చంపేస్తుందని మనకు తెలుసా? జీవించడంలోని కళ ఒక పట్టణంలో ఒక వ్యాపారి ఉండేవాడు. తన స్వదేశంతో పాటు విదేశాల్లో కూడా అతను వ్యాపారం చేసేవాడు. పడ్డ శ్రమ ఫలించడంతో అతను బాగా సంపాదించాడు, త్వరలోనే అతని పేరు నగరంలోని పెద్ద వ్యాపారులలో లెక్కించబడసాగింది. ఒక రాజభవనాన్ని నిర్మించుకుని, అంగరంగ వైభవంగా, తన కుటుంబ సమేతంగా నివసిస్తూ, అతని జీవితం ఇలా చాలా ఆనందంగా గడిచిపోతూ ఉంది. ఒక రోజు, అతని బంధువులలో ఒకరు మరొక నగరం నుండి వచ్చాడు. సంభాషణ మధ్యలో, తన నగరం యొక్క అత్యంత సంపన్నమైన వ్యాపారి మరణించాడని అతను చెప్తూ, ఆ అభాగ్యుని ఆస్తులు, లక్షల విలువ చేసే ఆస్తి అంతా కూడా పనికిరాకుండాపోయిందని చెప్పాడు. ఈ విషయం అతను చాలా మామూలుగా ప్రస్తావించాడు, కానీ అది వ్యాపారి మనస్సును తీవ్రంగా కదిలించింది. ఆ వ్యాపారిలాగే తాను కూడా ఏదో ఒకరోజు చనిపోతానని అనుకోవడం మొదలుపెట్టాడు. ఆ క్షణం నుంచి మృత్యుభయం అతన్ని వెంటాడడం ప్రారంభించింది. మృత్యువు వస్తుందని, తనని తీసుకెళ్లి పోతుందని, సంపాదించినదంతా ఇక్కడే ఉండిపోతుందన్న ఈ ఆలోచన అతని మనసును వదలలేదు. ఆ ఆందోళన కారణంగా వ్యాపారి కృశించి పోవడం ప్రారంభించాడు. చూసేవాళ్ళకి తనకి ఏ లోటు లేకపోయినట్ల నిపించినా, తనలోని బాధ మాత్రం ఎవరికీ చెప్పుకోలేనిది. క్రమంగా, మరణం గురించిన ఆలోచన అతని శరీరాన్ని ఆక్రమించడం ప్రారంభించింది, దీనివల్ల వ్యాపారవేత్త చాలా అనారోగ్యానికి గురయ్యాడు. ఎంత వైద్యం చేయించినా జబ్బు తగ్గకపోగా ఇంకా ముదిరిపోయింది. ఒకరోజు అతని ఇంటికి ఒక సాధువు వచ్చాడు. వ్యాపారి సాధువు పాదాల వద్ద ఏడుస్తూ కూర్చుని తన బాధలన్నింటినీ వివరించాడు. వ్యాపారి కష్టాలు విన్న తర్వాత ఆ వ్యాధికి కారణమేమిటో అర్థం చేసుకుని, సాధువు నవ్వాడు. “నీ జబ్బుకి నివారణ చాలా తేలిక”, అని అన్నాడు. వ్యాపారికి పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్లయ్యింది. అతను అసహనంగా ఇలా అడిగాడు, “మహాశయా, ఆ నివారణ ఏమిటి?” సాధువు ఇలా చెప్పాడు, “చూడండి, రాబోయే ఏడు రోజులు మీరు ఒక మంత్రాన్ని పఠించండి. ‘జీవితం ఒక అమూల్యమైన బహుమతి. నేను ప్రతీ క్షణం దానిని జీవిస్తాను.’ ఏడు రోజులు, ఉదయం, సాయంత్రం, వీలైనప్పుడల్లా మీ మనస్సులో దీన్ని పునరావృతం చేయండి. మీరు ఎంత ఎక్కువ పునరావృతం చేస్తే, మీరు అంత త్వరగా బాగుపడతారు. నేను వచ్చే వారం మళ్ళీ వస్తాను.” ఏడు రోజుల తర్వాత సాధువు అక్కడికి వచ్చినప్పుడు, ఆ వ్యక్తి ముఖఛాయ ప్రకాశవంతంగా మారిపోయి, అతను ఆనందంతో ఉన్నట్లు గమనించాడు. సాధువుని చూసి పరిగెత్తుకుంటూ వచ్చి ఆయన పాదాలపై పడి ఇలా అన్నాడు: “మహాశయా, మీరు నన్ను రక్షించారు! మీ మంత్రం నాపై చాలా ప్రభావం చూపింది. అసలైన మృత్యువు వచ్చిన రోజు మాత్రమే నేను చనిపోతానని అర్థం చేసుకున్నాను. దాని కంటే ముందు ప్రతీ క్షణం, నేను కేవలం మనస్ఫూర్తిగా జీవిస్తాను. మీ నిర్దేశించిన చికిత్సలో ఇంద్రజాలం ఉంది.” సాధువు నవ్వుతూ ఇలా అన్నాడు, “మన ఆలోచనలలో మాయాజాలం ఉంది, మనకు జీవించాలనే ఆలోచన ఉంటే, మన జీవితంలోని ప్రతి క్షణం ఉల్లాసంగా మారుతుంది, మనం మరణం గురించి ఆలోచించినట్లయితే, మనం నిజంగా మరణం సమీపించక ముందే చాలాసార్లు చనిపోతాం”. ప్రతి క్షణం మన ఆలోచనలను దైవత్వంతో అనుసంధానం చేస్తే, ప్రతి క్షణం మనం దైవత్వం వైపుకు వెళ్తాం. ఇది జీవించడంలో ఉన్న కళ. మన ఆలోచనలే మన విధిని సృష్టిస్తాయి.

మన దైనందిన ఆలోచనల ద్వారా మన విధిని సృష్టిస్తాం – అవి మనల్ని ఆకర్షించి, వికర్షించే మన కోరికలు, మన ఇష్టాయిష్టాలు.

## తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయం, అనుబంధ ఆలయాల్లో విశేష ఉత్సవాలు..

**తిరుపతి పెన్ పవర్ మే 27 :** జూన్ 06, 13, 20, 27వ తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం జూన్ 07 నుండి 11 వరకు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు, జూన్ 14న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో.. :** జూన్ 05న శ్రీ సూర్య నారాయణ స్వామివారికి సాయంత్రం 5 గంటలకు తిరుచ్చి ఉత్సవం

**శ్రీ సుందరరాజ స్వామి ఆలయంలో.. :** జూన్ 17–19 వరకు శ్రీ సుందరాజ స్వామి వారి అవతారోత్సవాలు.. జూన్ 19న శ్రీ సుందరరాజ స్వామివారు సాయంత్రం 6 గంటలకు తిరుచ్చిపై ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

**శ్రీ బాలకృష్ణ స్వామి ఆలయంలో.. :**

జూన్ 24న శ్రీ కృష్ణ స్వామివారికి సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. జూన్ నెలలో అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు.... జూన్ 06, 20, 27వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రలంకా రణ సేవ, అభిషేకం. జూన్ 03న, 08.00–10.30 గం.ల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జూన్ 07 నుండి 15వ తేదీ వరకు శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, 06వ తేదీన సాయంత్రం 6.30 గం.లకు అంకురార్పణ, 07వ తేదీ ఉదయం 7.30 గం.లకు ధ్వజారోహణం, సాయంత్రం పెద్దశేష వాహనం. జూన్ 10న శ్రవణా నక్షత్రం సందర్భంగా ఉదయం 10.30 గం.లకు కల్యాణోత్సవము

## జూన్ 5న సిఎస్పురంలో బండలాగుడు ఎడ్ల పోటీలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27 :** చంద్రశేఖరపురం పట్టణంలో రాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవముల సందర్భంగా కాపు నాయుడుల ఆధ్వర్యంలో బండలాగుడు ఎడ్ల పోటీలు జూన్ 5 న నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు బండలాగుడు ఎడ్ల పోటీలను కనిగిరి మాజీ శాసనసభ్యులు కాపు నేత కదిరి బాబురావు ప్రారంభిస్తారని తెలిపారు గెలుపొందిన ఎడ్ల విజేతలకు మొదటి బహుమతి తులాబందుల చలమయ్య నాయుడు (డాక్టర్స్ ఫార్మసీ,యం.డి నెల్లూరు) రూ.1,00,116/- , రెండవ బహుమతి మా రాసుల రోశయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.75,116/- , మూడవ బహుమతి తిరుమలశెట్టి కిరణ్ కుమార్ నాయుడు(శ్రీకృష్ణ మోటార్స్, శ్రీకృష్ణ గ్రూప్ ఆఫ్ యం.డి చంద్రశేఖరపురం) రూ.50,116, నాలుగవ బహుమతి ఆకుపాటి రమణయ్య రియల్టర్ పామూరు రూ.30,116/- , ఐదవ బహుమతి మన్నేపల్లి వెంకటనరసయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.20,116/-, ఆరవ బహుమతి బోయిన మాలకొండయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రాయుడు రూ.15,000 ఏడవ బహుమతి తోట ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు అశోక్ నాయుడు రూ.10,000/- లు అందజేస్తారు.

# గ్రౌండ్ లెవల్ లో అనుకున్నంత ఈజీ కాదా

**అనంతపురం, మే 28, పెన్ పవర్:** జేసీ ప్రభాకర్ రెడ్డి సీనియర్ నేత. ఆయన ప్రతి మాట ఆవేశంతో మాట్లాడినప్పటికీ అందులో ఏదో ఒక అర్థం ఉంటుందంటారు. అలాంటి జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కూటమి పార్టీల్లో కొంత ఆలోచనలో పడేశాయి. ఇంకా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాకముందే జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా అనేశారంటి? అన్న కామెంట్స్ మొదలయ్యాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అద్దం పడుతున్నాయని కొందరు అంటుంటే.. ఏడాదిలోనే ఆయన అలా ఎలా చెప్పేస్తారంటూ మరికొందరు జేసీ వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నారు. జేసీ ఏ సందర్భంలో ఆ వ్యాఖ్యలు చేశారో తమకు తెలియదని అప్పటికే జనం పల్స్ ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఒక సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చాలా తీవ్రమైన పోటీ ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఆయన ఒక్క తాడిపత్రి నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ వ్యాఖ్యలు చేయలేదట. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిపై ఆయన తెలుసుకుని అలా మాట్లాడారని కొందరు టీడీపీ నేతలే చెబుతున్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల ఎన్నికలకు ముందున్న సానుకూలత ఇప్పుడు లేదని అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమికి 164 అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. వైసీపీ కేవలం రాష్ట్రంలో పదకొండు ఎమ్మెల్యే స్థానాలకే పరిమితమయింది. అయితే ఈసారి గట్టి పోటీ ఉంటుందని చెప్పడం అంటే జేసీ క్యాలిక్యులేషన్ ఏంటి అన్న దానిపై కూటమి పార్టీల్లో చర్చ జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తుంది. జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పింఛను నాలుగువేల రూపాయలకు పెంచింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించింది. మిగిలిన హామీలను అమలుపర్చడానికి వరసగా జూన్ పన్నెండోతేదీ నుంచి క్యాలెండర్ విడుదల చేస్తామని, నెలకు ఒక హామీని అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. వచ్చే నెలలో రెండు ప్రతిష్టాత్మకమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే బహిరంగంగా ప్రకటించారు. డేట్ కూడా చెప్పారు కాబట్టి ఇది ఖచ్చితంగా నాడు అమలు చేయాల్సిందే. ఈ సమయంలో మరో నాలుగేళ్ల పాలన ఉన్న సమయంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే కూటమి ప్రభుత్వ తీరును తప్పుపట్టడమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏడాది లో హామీలో అమలు పర్చలేదని కొంత అసంతృప్తి ఉన్నా, అవి అమలయ్యాక పరిస్థితుల్లో మార్పు వస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. మరొక వైపు కూటమి నేతల మధ్య కీచులాటలు, తలెత్తిన విభేదాలు, టీడీపీలో నెలకొన్న ఆధిపత్య పోరు వంటి అంశాలను చూసి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా వ్యాఖ్యానించి ఉంటారని మరికొందరు అంటున్నారు. మొత్తం మీద జేసీ ప్రభాకర్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ కష్టంగా ఉందని చెప్పి కూటమి పార్టీలను ఇరకాటంలో పడేసినట్లేనని పలువురు కామెంట్ చేస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో వజ్రాల వేట, రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

**కర్నూలు, మే 28, పెన్ పవర్:** తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ.30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ.30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభిం చగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు. అదృష్టం కలిసొస్తే క్షణాల్లో లక్షలు సంపాదించ వచ్చని ఎక్కడెక్కడి నుంచో కర్నూలుకు వస్తుంటారు.ఈ క్రమంలో జొన్నగిరి గ్రామంలో పొలం పనులు చేస్తున్న ఓ వ్యవసాయ కూలికి వజ్రం లభించింది. దానిని స్థానిక వ్యాపారి రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేశాడు. జిల్లాలోని జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, రాంపురం గ్రామాల్లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి జనం వచ్చి వర్షాకాలం ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ చేస్తుంటారు.ర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, పగిడిరాయి, పెరవలి, మహానంది, మహాదేవపురం ప్రాంతాలకు ఏటా వజ్రాల వేట కోసం జనం తరలి వెళుతుంటారు. తొలకరి వర్షాలకు మట్టి కరిగినప్పుడు వజ్రాలు, విలువైన రంగురాళ్లు బయటపడటం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. 2021లో ఒక రైతుకు రూ.1.2 కోట్ల విలువైన 30 క్యారట్ల వజ్రం దొరికిందని ప్రచారం జరిగింది. ఖరీదైన రాళ్లను కొనుగోలు చేసే వ్యాపారులు కూడా స్థానికంగా ఉన్నారు.

# సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు

**రాజమండ్రి, మే 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు కనిపిస్తున్నాయి. కామెడీతో పాటు కథ.. సాగతీత.. డైరెక్షన్ ఇలా ఒకటేమిటి.. ఏపీ రాజకీయాల్లో కావాల్సినంత సినిమా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సమ్మెకు ఎప్పుడైనా దిగే అవకాశముంది. అయితే అది తమ నేతకు సంబంధించిన సినిమా విడుదలయినప్పుడే ఈ థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటన్న ప్రశ్న మాత్రం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ వచ్చే నెల 12వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా జూన్ ఒకటోతేదీ నుంచి సమ్మెకు దిగాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. నిజానికి థియేటర్లకు నష్టం వస్తున్నది జనాల రాక. జనాలు ఎందుకు వస్తున్నారన్న విషయం మాత్రంపై ఎగ్జిబిటర్లు ఇంత వరకూ దృష్టి పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సినిమాకు వెళితే టిక్కెట్ ధర వందల రూపాయలు ఉండగా, అంతకు మించి చిరుతిండ్ల ధరలు ఉండటం కూడా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసిందనే చెప్పాలి. ఎటూ మూడు నెలల్లో ఓటీటీలోకి వస్తుందని భావించి అంత డబ్బును భరించలేక సినిమాను చూసేందుకు థియేటర్లకు కూడా రాలేకపోతున్నారు. పాప్ కార్న్ నాలుగు వందల రూపాయలా? సమోసా రెండు నూట నలభై రూపాయలా? ఈ రేట్లు బయట చూసుకుంటే ఇంత అబ్ నార్మల్ గా ఉన్నప్పటికీ ప్రభుత్వం కానీ, థియేటర్ల యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదు. మరొక వైపు ఇప్పుడు థియేటర్ల ఎగ్జిబిటర్ల నిర్ణయంతో ఇటు జనసేన అటు వైసీపీల మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఎగ్జిబిటర్లు తమకున్న సమస్యలను చెప్పుకునే వీలుంది. అలాగే వాటిని పరిష్కరించాల్సింది డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు. అందుకే వారు తమ ప్లాట్ ఫారంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. కేవలం థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకుంటే పవన్ కల్యాణ్ సినిమాను దెబ్బ కొట్టినంత మాత్రాన నష్టపోయేది థియేటర్ల యజమానులే. ఆ విషయం వారికి కూడా తెలుసు. కానీ ఇది అటు ఇటు తిరిగి రాజకీయ రంగు పులుముకుంది. దీనిపై పవన్ కల్యాణ్ కార్యాలయం స్పందించడంతో మరింత జటిలమయింది. .. తాము వ్యాపారాలు చేసుకునే వారమని, ప్రభుత్వంతో ఏం సంబంధమని ఎగ్జిబిటర్లు ప్రశ్నిస్తున్నారు. కానీ అదే సమయంలో జనసేన నేతలు కూడా గతంలో పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వం హయాంలో తన సినిమా విడుదల చేసిన సమయంలో చేసిన కామెంట్లతో కూడిన వీడియోలను విడుదల చేస్తున్నారు.ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం ఏముందనినాడు ప్రశ్నించిన పవన్ ఇప్పుడు ముఖ్యమంత్రిని ఎందుకు కలవలేదంటూ సినీ పెద్దలను ప్రశ్నించడం ద్వారా కొంత నాలుక మడత వేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక చర్చలు జరపడానికి తాము సిద్ధమంటూ ప్రభుత్వం ప్రకటించినా ఎగ్జిబిటర్లు మాత్రం తమ సమస్య ప్రభుత్వం వద్ద లేదని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల వద్దనే ఉందని చెబుతున్నారు. ఈ థియేటర్ల బంద్ మొదలయ్యే అవకాశం పెద్దగా లేకపోయినా ఏపీ రాజకీయాలు మాత్రం ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ చుట్టూనే తిరుగుతున్నాయి.

# కొడాలికి బిగ్ షాక్

**విజయవాడ, మే 28, పెన్ పవర్:** మాజీ మంత్రి కొడాలి నానికి బిగ్ షాక్ తగలనుంది. నేడో, రేపు కొడాలి నాని అరెస్టు కానున్నట్లు తెలుస్తోంది. కేసుకు విచారణకు సహకరించకపోవడం, పారిపోతాడనే కారణంతో ఇప్పటికే కొడాలి నానిపై లుక్ అవుట్ వారెంట్ జారీ చేశారు. అయితే కొడాలి నాని గత కొంత కాలం నుంచి అనారోగ్యం బారిన పడటంతో చికిత్స తీసుకుంటున్నాడు.కొడాలి నానిపై ఇప్పటికే కేసులు ఉన్నాయి. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు, టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి, విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ ఆరోపణలు ఉన్నాయి. వీటిన్నింటిపై విచారణ జరుగుతోంది.ఇదిలా ఉండగా కొడాలి నాని ఇటీవల హైదరాబాద్ లోని సంధ్య కన్వెన్షన్ లో ఓ వివాహ వేడుకకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే నానికి ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీంతో ఆయన హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు.నాని ఆరోగ్యం ఇంకా సెట్ కాలేదని మెరుగౌన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లనున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే కృష్ణ జిల్లా ఎస్పీ నానిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నాని అమెరికా వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ నోటీసులు జారీ అయినట్లు ప్రచారం జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కొడాలి నానిపై లుకౌట్ నోటీసు జారీ అయ్యింది. ఏపీలో కొడాలి నానిపై ఇప్పటికే అనేక కేసులు నమోదు కావడంతో.. దేశం విడిచి పారిపోతారనే ఊహాగానాలతో ఈ లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. అయితే లుకౌట్ నోటీసులు జారీ చేసిన రోజే మాజీ మంత్రి కొడాలి నాని ట్విస్ట్ ఇచ్చారు.. ఆయన హైదరాబాద్‌లో ఓ శుభకార్యానికి హాజరై అందరికి షాకిచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక వేడుకలో కనిపించారు. ఒక వైపు ఏపీ పోలీసులు విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశామని హడావిడి చేస్తుంటే.. కొడాలి నాని మాత్రం హైదరాబాద్‌లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశమైంది. ముంబైలో సర్జరీ తర్వాత కొడాలి నాని బయటకు వచ్చారు. ఈ సర్జరీ తర్వాత ఆయన చాలా సన్నగా అయ్యారు.వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. కేంద్ర హోంశాఖలోని ఇమిగ్రేషన్ విభాగం ఆయనపై %ూాజ%



(లుకౌట్ సర్క్యులర్) జారీ చేసింది. ఆయన వైద్యం కోసం విదేశాలకు వెళ్లే అవకాశం ఉండటంతో కృష్ణా జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. కొడాలి నాని అక్రమాలపై విచారణ జరుగుతుండటంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. గుండె సమస్యతో బాధపడుతూ ముంబైలో సర్జరీ చేయించుకోగా.. ఆయన మెరుగైన వైద్యం కోసం అమెరికాకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ముందు జాగ్రత్తగా %ూాజ% జారీ చేశారు.. అలాగే ఆయన పాస్‌పోర్ట్ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.నానిపై ఇప్పటికే కేసులు నమోదైన సంగతి తెలిసిందే. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. టిడ్కో ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.అలాగే 2022లో నిబంధనలకు విరుద్ధంగా గుడివాడలో క్యాసినో నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి. గుడివాడ ఆటోనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం గోదాము ఖాళీ చేయించారని ఆయనతో పాటు అప్పటి జేసీ మాధవీలత, ఇతరులపై బాధితుడు ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై గుడివాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భీమేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలకు చెందిన సుమారు 9 ఎకరాల భూమిని కాజేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులు వచ్చాయి. దీనికి సంబంధించిన ఫైలు కనిపించకుండా పోయిందనే ఆరోపణలు వచ్చాయి.. అప్పట్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదట. ఈ క్రమంలో కొడాలి నానిపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.కొడాలి నాని ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అయితే గుండెం సంబంధిత సమస్యలు ఉన్నాయని.. మెరుగైన వైద్యం కోసం ముంబైకు ప్రత్యేక విమానంలో తరలించారు. అక్కడ ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా కీలకమైన కార్డియాక్ సర్జరీలను చేశారు. కొడాలి నాని ముంబైలోనే కొద్దిరోజులు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు.. ఆయన కోలుకున్న తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోనే ఉంటున్నారు.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పై సర్వే

**విజయవాడ, మే 28, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది.

2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగాం విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే....ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి
తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

**నెల్లూరు, మే 28, పెన్ పవర్:**
క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డిఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్‌లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్‌లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతందన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారులు ధరఖాస్తునకు జతపర్చిన క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారుడీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్‌లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్‌లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్‌లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్‌ల వాస్తవికతను రుజువు చేసే ఫాం%-%2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్%-%9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి%-%బి క్రీడాంశాలకు అవకావం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ళ తర్వాత తొలి సారి: తొలి రౌండ్‌లో అజరెంకా 6-0, 6-0తో సంచలన విజయం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఫ్రెంచ్ ఓపెన్ లో సీనియర్ ప్లేయర్ విక్టోరియా అజరెంకా సూపర్ విక్టరీతో టోర్నీ ప్రారంభించింది. మంగళవారం(మే 27) జరిగిన తొలి రౌండ్ మ్యాచ్ లో బెల్జియన్ ప్లేయర్ యానినా విక్‌మేయర్‌ను 6-0, 6-0 తేడాతో ఘోరంగా ఓడించింది. కేవలం 45 నిమిషాల్లోనే మ్యాచ్ ముగియడం విశేషం. దీంతో ఓపెన్ ఎరాలో పలు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకుంది. ఒక గ్రాండ్ స్లామ్ టోర్నీలో ఒక్క గేమ్ కూడా ఓడిపోకుండా 6-0,6-0 తేడాతో గెలవడం 10 ఏళ్ళ తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘనతను "డబుల్ బాగెల్" అని పిలుస్తారు.

2015లో వీనస్ విలియమ్స్ 35 ఏళ్ల వయసులో వింబుల్డన్‌లో 6-0, 6-0 తేడాతో విజయం సాధించింది. ఈ రికార్డ్ తో పాటు 35 ఏళ్ల వయసులో ఓపెన్ ఎరాలో మహిళల సింగిల్స్ గ్రాండ్ స్లామ్ మెయిన్ డ్రా మ్యాచ్‌ను 6-0, 6-0 స్కోర్‌లైన్‌తో గెలిచిన అతి పెద్ద వయస్కురాలిగా అజరెంకా నిలిచింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 75వ స్థానంలో ఉన్న అజరెంకా దూకుడు ముందు విక్‌మేయర్ నిలబడలేకపోయింది. ఆమె పవర్ ఫుల్ గ్రౌండ్ స్ట్రోక్‌ల ధాటికి ప్రత్యర్థికి సమాధానామే లేకుండా పోయింది.

ఈ విజయంతో రెండో రౌండ్ లోకి వెళ్లిన అజరెంకా.. వన్ ఆఫ్ ది బెస్ట్ ప్లేయర్ కెనిక్ తో తలపడనుంది. రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన అజరెంకా ఫ్రెంచ్ ఓపెన్ లో రెండుసార్లు (2013, 2020) రోలాండ్-గారోస్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఆంద్రీవా, కేనిన్ కూడా తొలి రౌండ్ లో అలవోక విజయాలు సాధించారు.

# క్రికెట్‌లో పెను సంచలనం: 2 పరుగులకే ఆలౌట్.. 424 పరుగులతో ఘోర ఓటమి




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ చరిత్రలో ఊహించని సంచలనం నమోదయింది. ఒక జట్టు చాలా సార్లు తక్కువ స్కోర్లకు ఆలౌట్ అవ్వడం చూశాం కానీ ఒక వన్డే మ్యాచ్‌లో ఒక జట్టు కేవలం రెండు పరుగులకే ఆలౌటవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మిడిల్‌సెక్స్ కౌంటీ క్రికెట్ లీగ్‌లో ఈ సంఘటన జరిగింది. నార్త్ లండన్ సిసి 3వ ఎలెవన్ తో జరిగిన మ్యాచ్ లో రిచ్‌మండ్ సిసి 4 ఎలెవన్ 2 పరుగులకే ఆలౌట్ అయ్యి క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్వల్ప స్కోర్ కు ఆలౌట్ అయిన జట్టుగా చెత్త రికార్డ్ మూటకట్టుకుంది. నార్త్ లండన్ సిసి విధించిన 427 పరుగుల లక్ష్య ఛేదనలో రిచ్‌మండ్ సిసి 4 ఎలెవన్ అనూహ్యంగా 2 పరుగులకే చేతులెత్తేసింది. ఏకంగా 8 మంది డకౌట్ కావడం క్రికెట్ ప్రపంచాన్ని విస్తుపోయేలా చేస్తోంది. రిచ్మండ్ సిసి తరపున టామ్ పెట్రిడ్స్ మాత్రమే తన ఖాతా తెరిచాడు. మిగతా బ్యాటర్లందరూ డకౌట్ అయ్యారు. దీంతో రిచ్మండ్ సిసి 424 పరుగుల తేడాతో ఘోరమైన రికార్డ్ ను తమ ఖాతాలో వేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ సిసి జట్టు 45 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 426 పరుగులు చేసింది. డేనియల్ సిమ్మన్స్ 20 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 140 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఓవరాల్ గా నార్త్ లండన్ ఇన్నింగ్స్ లో 46 ఫోర్లు, 10 సిక్సర్లతో సత్తా చాటారు. రిచ్మండ్ సిసి బౌలింగ్ చాలా పేలవంగా ఉంది. ఆ జట్టు ఏకంగా 65 వైడ్లు.. 16 నో-బాల్స్ తో 92 ఎక్స్‌ట్రాల రూపంలోనే ఇచ్చారు. లక్ష్య ఛేదనలో రిచ్మండ్ సిసి కేవలం 5.4 ఓవర్లలో రెండు పరుగులకే ఆలౌట్ అయింది.

# ఐపీఎల్ ఫైనల్?లో ఆపరేషన్ సిందూర్ సెలెబ్రేషన్స్..
# త్రివిధ దళాధిపతులకు బీసీసీఐ ఆహ్వానం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో వీరోచితంగా పోరాడిన భారత సాయుధ దళాలకు బీసీసీఐ ప్రత్యేక నివాళులు ఇవ్వనుంది. జూన్ 3న అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల ముగ్గురు సర్వీసుల అధిపతులను ఆహ్వానించినట్లు బీసీసీఐ మంగళవారం (మే 27, 2025) తెలిపింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి నావల్ చీఫ్‌గా ఉన్నారు. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా ఉన్నారు.

ఇటీవలే ఆపరేషన్ సిందూర్ సమయంలో వారి "వీరోచిత ప్రయత్నాలకు" నివాళిగా ఈ కార్యక్రమం ముగింపు వేడుక కూడా ఉండబోతుంది. "ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం పురస్కరించుకొని అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల అధిపతులు, ఉన్నత స్థాయి అధికారులు, సైనికులందరికీ మేము ఆహ్వానం పంపాము" అని బీసీసీఐ సెక్రటరీ సైకియా తెలిపారు. దేశ సాయుధ దళాల "ధైర్యం, నిస్వార్థ సేవ"కు %దీజజ×% సెల్యూట్ చేస్తుందని శ్రీ సైకియా అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడితో ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది టూరిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం బైసారన్ పర్యాటక ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి అమాయకులైన టూరిస్టులను కాల్చి చంపారు. ఈ ఘటన పుల్వామా దాడి తరవాత పౌరులపై జరిగిన అతిపెద్ద టెర్రరిస్టు అటాక్ ఇదే. ఈ టెర్రర్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారితో దేశం నలుమూలలనుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులున్నన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025 విషయానికి వస్తే మంగళవారం (మే 27) లీగ్ మ్యాచ్ లు ముగియనున్నాయి. మే 29 న క్వాలిఫయర్ 1.. మే 30 ఎలిమినేటర్.. జూన్ 1 న క్వాలిఫయర్ 1.. జూన్ 3 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ టాప్-4 లో నిలిచి ప్లేయర్ ఆఫ్స్ కు అర్హత సాధించాయి.

# సలార్ 2 ముందు మరోటా..?

రెబల్ స్టార్ ప్రభాస్ సలార్ వచ్చి రెండేళ్లు అవుతుంది. సలార్ 1 సీజ్ ఫైర్ అంటూ ఒక కొత్త సెన్సేషన్ క్రియేట్ చేశాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ ప్రభాస్ కాంబో సినిమా ఎలా ఉండాలో ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా వచ్చింది. ఐతే సలార్ 1 కాదు సలార్ 2 లో అసలు రచ్చ ఉంటుందని తెలుస్తుంది. వరద రాజ మన్నార్ వర్సెస్ దేవల ఫైట్ ఎలా ఉంటుందో సలార్ 2 శౌర్యాంగ పర్వంలో చూడాల్సిందే. ఐతే సలార్ 1 రిలీజ్ చేసే టైం కి సలార్ 2 ని ఏడాదిలో మొదలు పెట్టాలని అనుకున్నారు. కానీ ప్రభాస్ వరుస సినిమాల వల్ల అది కుదరలేదు. సలార్ 1 తర్వాత ప్రభాస్ కల్కి పార్ట్ 1 చేశాడు ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ ఉంటుంది కానీ ఫౌజీ రిలీజ్ ఎప్పుడన్నది



తెలియాల్సి ఉంది. ఇక సలార్ 2 విషయం అయితే లెక్క తేలట్లేదు. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా ఎలా లేదన్నా మరో ఏడాది పైన పట్టేలా ఉంది. సో సలార్ 2 ఇప్పుడప్పుడే జరిగేలా లేదు. ఈలోగా ప్రభాస్ కమిటైన సినిమాలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఐతే ప్రశాంత్ నీల్ తారక్ సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ మరో కొత్త సినిమా కమిటైతే మాత్రం ప్రశాంత్ నీల్ సలార్ 2 ని పక్కన పెట్టి తను కూడా వేరే సినిమా చేసే ఛాన్స్ ఉంటుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 కి చిక్కుముడి వీడేలా లేదు.

ప్రభాస్, ప్రశాంత్ నీల్ ఇద్దరు కలిసి కనీసం ఏడాదిన్నర రెండేళ్లు టైం కేటాయిస్తేనే సలార్ 2 సినిమా పూర్తవుతుంది. ముఖ్యంగా సలార్ 1 లో మిస్సైంది అనిపించిన ఆ కిక్ ని సలార్ 2 తో ఇవ్వాలని ప్రశాంత్ నీల్ గట్టిగా ఫిక్స్ అయ్యాడు.ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ తో సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ కూడా ఫ్రీ అవ్వాల్సి ఉంటుంది. లేదంటే సలార్ 2 ఇంకా లేట్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. హొంబలే ప్రొడక్షన్స్ ప్రభాస్ తో 3 సినిమాల అగ్రిమెంట్ చేసుకోగా అందులో సలార్ 2 కూడా ఒకటని తెలిసిందే. ఐతే ప్రభాస్ ఎంత త్వరగా డేట్స్ ఇచ్చి సినిమా పూర్తి చేస్తే అంత మంచిదని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## నేహా ఫ్యాషన్ ప్లేబుక్‌ని రహస్యంగా దొంగిలించిందా?



## ఆకాంక్ష పూరి ఆరెంజ్‌లో చంపేసింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com